తెలంగాణ

TELANGANA MUCHATLU

ముచ్చట్లు

TELTEL/2023/88710

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | సంపుటి: 2 | సంచిక: 230 | శనివారం 11–01–2025 | పేజీలు: 08 | వెల: 5 | www.telanganamuchatlu.in

దుర్గం చెరువు కాలనీవాసులకు హైడ్రా కమిషనర్ హామీ..

- మాదాపూర్ దుర్గం చెరువు కాలనీవాసులతో కమిషనర్ రంగనాథ్ సమావేశం
- నాలుగు నెలల్లో ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను ఫిక్స్ చేస్తామని కాలనీవాసులకు హామీ
- ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను పరిధిలో భారీగా నిర్మాణాలు వచ్చాయంటూ చాలా కాలంగా వివాదం.

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

మాదాపూర్ దుర్గం చెరువు కాలనీవాసులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా.. నాలుగు నెలల్లో ఎఫ్టీఎల్, బఫర్ జోన్లను ఫిక్స్ చేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ పరిధిలో భారీగా నిర్మాణాలు వచ్చాయంటూ చాలా కాలంగా వివాదం కొనసాగుతుంది. ఈ క్రమంలో.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వారికి ఈ హామీ ఇచ్చారు. మూడు నెల క్రితం రెవిన్యూ విభాగం అధికారులు పలువురికి నోటీసులు ఇవ్వడంతో మాదాపూర్ దుర్గం చెరువు కాలనీవాసుల అంశం మరోసారి చర్చనీయాంశమైంది. వాటన్నింటిని తొలగించుకోవాలని లేదంటే కూల్చి వేస్తామని గతంలో రెవిన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈ క్రమంలో.. అన్ని వివరాలు సేకరించి

మిగతా 2లో

కలెక్టర్లపై రేవంత్ రెడ్డి సీరియస్!

- ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఆగ్రహం
- ప్రభుత్వానికి చెడ్డ పేరొస్తోంది
- ఫీల్డ్ విజిట్ చేయని అధికారులపై ఫైర్
- పథకాల అమలుపై గ్రామాలు, మున్సిపాలిటీల్లో సభలు నిర్వహించాలని సూచన
- నిర్లక్ష్యం వహిస్తేవేటు తప్పదని వార్నింగ్
- రైతు భరోసాపై కీలక ఆదేశాలు
- సచివాలయంలో కలెక్టర్లతో రేవంత్ సమావేశం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనల నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి అధికారులపై సీరియస్ అయినట్లు తెలుస్తోంది. శుక్రవారం ముఖ్యమంత్రి సచివాలయంలో కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. దాదాపు గంటకుపైగా ఈ భేటీ కొనసాగింది. డైట్, కాస్మోటిక్ చార్జీలు ఇటీవల పెంచినా ఫుడ్ పాయిజన్ ఘటనలు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు సమాచారం. గురుకులాలకు కలెక్టర్లు విజిట్ చేయకపోవడమే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అభిప్రాయపడ్డారని, ఇకపై ప్రతీ వారం పాఠశాలలో కలెక్టర్‌లు విజిట్ చేసి రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించినట్టు తెలుస్తోంది. అలాగే జనవరి 26న రిపబ్లిక్ డే

మిగతా 2లో

కేటీఆర్ పై మరో కేసు నమోదు..

- బంజారాహిల్స్ పీఎస్‌లో కేసు నమోదు
- పోలీసుల ఆదేశాలు పాటించకుండా ర్యాలీ చేశారని అభియోగం
- ర్యాలీ వల్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయిందన్న పోలీసులు..

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

హైదరాబాద్ బంజారాహిల్స్ పీఎస్ లో కేటీఆర్ పై కేసు నమోదయ్యింది. అనుమతి లేకుండా ఏసీబీ ఆఫీస్ నుంచి బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించినందుకు 221,292,126(2),r/w 3(5) బిఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు. కేటీఆర్ తో పాటు మరో ఐదుగురు బాల్కన్ సుమన్ ,మన్నె గోవర్ధన్ ,జయసింహ , క్రిశాంక్, గెల్లు శ్రీనివాస్ పై కేసు నమోదు చేశారు. ట్రాఫిక్ పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఫార్ములా ఈ రేస్ కేసులో జనవరి 9న కేటీఆర్ ను ఏసీబీ అధికారులు దాదాపు 7 గంటల పాటు విచారించారు. విచారణ తర్వాత ఏసీబీ ఆఫీస్ నుంచి బంజారాహిల్స్ లోని బీఆర్ఎస్ ఆఫీస్ వరకు కేటీఆర్ ర్యాలీగా వెళ్లారు. అనుమతి లేకుండా ర్యాలీ తీసి వాహనదారులకు ఇబ్బంది కల్గించడమే గాకుండా..ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘించినందుకు కేటీఆర్ పై ట్రాఫిక్ పోలీసులు ఫిర్యాదు చేశారు. జనవరి 9న విచారణ తర్వాత బయటకు వచ్చిన

కేటీఆర్.. ఏసీబీ ఆఫీస్ దగ్గర మాట్లాడుతుండగా అడ్డుకున్నారు డీసీపీ.రోడ్డుపై మాట్లాడొద్దని.. పార్టీ ఆఫీస్ కు వెళ్లి ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడుకోవాలని కేటీఆర్ కు సూచించారు. దీంతో మీడియాతో మాట్లాడితే మీకెందుకు భయమని డీసీపీపై కేటీఆర్ రుసరుసలాడారు.

హైవేలపై సంక్రాంతి రష్..

- కిలో మీటర్ల మేర నిలిచిన వాహనాలు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి స్టార్ట్ అయ్యింది. హైదరాబాద్ నుంచి సొంతూళ్లకు పయనమవుతున్నారు నగర వాసులు . విద్యాసంస్థలకు సెలవులు ఉండటంతో ఫెస్టివల్ కు కుటుంబ సభ్యులతో కలిసి తమ వాహనాల్లో వెళ్తున్నారు. వాహనాల రాకపోకలతో జాతీయ, రాష్ట్ర రహదారులు రద్దీగా మారాయి. టోల్ ప్లాజాల దగ్గర వాహనాలు క్యూ కట్టాయి. హైదరాబాద్ విజయవాడ హైవేపై భారీగా ట్రాఫిక్ పెరిగిపోయింది. రామోజీ ఫిల్మ్ సిటీ దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. రద్దీని తగ్గించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నప్పటికీ కార్లు, బస్సులు, ఇతర రవాణా వాహనాలు టోల్ ప్లాజాల

వద్ద బారులు తీరుతున్నాయి. కిలో మీటర్ల మేర వాహనాలు

మిగతా 2లో

ప్రైవేట్ ట్రావెల్స్‌కు పొన్నం వార్నింగ్

- అదనపు ఛార్జీలు వసూలు చేస్తే బస్సులు సీజ్
- సంక్రాంతి పండగకు ప్రత్యేక బస్సులు నడుపుతున్న తెలంగాణ ప్రభుత్వం
- 6,432 ప్రత్యేక బస్సులు నడుపుతుందని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రయాణికులకు అవసరమైన మరిన్ని బస్సులు నడపడానికి ఆర్టీసీ సిద్ధంగా ఉంది

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సంక్రాంతి పండగ పూట ప్రయాణికులను అదనపు చార్జీల పేరుతో దోపిడికి గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న చార్జీలనే వసూలు చేయాలని అదనంగా వసూలు చేస్తే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు సీజ్ చేస్తామని తెలిపారు. ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు అదనంగా వసూలు చేస్తే ప్రయాణికులు రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావాలని పొన్నం ప్రభాకర్ ప్రయాణికులకు సూచించారు. అధికారులు ఫీల్డ్ లోనే ఉండాలని నిరంతరం తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి

మిగతా 2లో

ఫన్ బకెట్ భార్గవ్‌కి 20 ఏళ్ళు జైలు శిక్ష..

- మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో విశాఖపట్నం కోర్టు తీర్పు..
- బాధితురాలికి రూ. 4 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు..

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ కేసులో విశాఖపట్నం కోర్టు తీర్పు వెలువరించింది.. ఈ కేసులో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్.. ఫన్ బకెట్ భార్గవ్ కు ఫోక్సో చట్టం కింద 20 ఏళ్ల కఠిన కారాగారా శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది కోర్టు..అంతేకాదు.. ఈ కేసులో బాధితురాలికి 4 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది కోర్టు.. కాగా, టిక్ టాక్ వీడియోలతో ఫేమస్ అయ్యాడు ఫన్ బకెట్ భార్గవ్. వీడియోస్ చేసే క్రమంలో 14 ఏళ్ల మైనర్ బాలికను బెదిరించి

మిగతా 2లో

కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ..

- ఫామ్ హౌజ్ లో కేసీఆర్ తో భేటీ అయిన కేటీఆర్
- నిన్న ఏసీబీ విచారణకు సంబంధించి కేసీఆర్ కు వివరించిన కేటీఆర్.

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో మాజీ మంత్రులు కేసీఆర్, హరీష్ రావు భేటీ

మిగతా 2లో

వన్ స్టేట్–వన్ రేషన్ విధానం: సీఎం రేవంత్

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణలో 'వన్ స్టేట్ వన్ రేషన్' విధానాన్ని అమలు చేయబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇకపై తెలంగాణలో ఒకరికి ఒకచోట మాత్రమే రేషన్ కార్డు ఉండాలని ఆయన అన్నారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కలెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావలసిన ప్రిపరేటరీ పనులను పూర్తి చేసుకోవాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డు లబ్దిదారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో బహిర్గతం చేయాలని.. ఈ నెల 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని ఆదేశించారు.
గూడులేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షల మంది వివరాలను జిల్లాలకు పంపించామని.. అందులో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యమివ్వాలని

మిగతా 2లో

ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

- రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ప్రకటన
- ఉపాధ్యాయ స్థానాలకు సర్వోత్తమ్ రెడ్డి, మల్కా కొమురయ్య పేర్ల ప్రకటన
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేరు ప్రకటన

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణలో త్వరలో జరగనున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికలకు బీజేపీ అభ్యర్థులను ఖరారు చేసింది. రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు క్యాండిడేట్ల పేర్లను కాషాయ పార్టీ ప్రకటించింది. నల్గొండఖమ్మంవరంగల్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సరోత్తంరెడ్డి, కరీంనగర్మెదక్ఆదిలాబాద్నిజామాబాద్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్కా కొమరయ్య, కరీంనగర్మెదక్ఆదిలాబాద్నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి పేర్లను బీజేపీ ఫిక్స్ చేసింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి 2025, జనవరి 10వ తేదీన అభ్యర్థుల పేర్లను అనౌన్స్ చేశారు.
ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా అధికార కాంగ్రెస్, ప్రతి పక్ష బీఆర్ఎస్ పార్టీల కంటే ముందే కాషాయ పార్టీ ఎన్నికల

మిగతా 2లో

కలెక్టర్లపై రేవంత్ రెడ్డి సీరియస్!

మొదటి పేజీ తరువాయి

నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. పథకాల అమలుపై రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామసభల నిర్వహణ, మున్సిపాలిటీల్లో వార్డు సభలు నిర్వహించేందుకు వెంటనే సన్నాహాలు చేసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేపైనా అసంతృప్తి..

అలాగే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అంశాలపై చర్చించి, కలెక్టర్లకు సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వానికి మంచి లేదా చెడ్డ పేరు రావాలన్నా.. కలెక్టర్ల పనితీరుపైనే ఆధారపడి ఉందని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు చేరాలని, చివరి లబ్ధిదారుల వరకు అందాలని సూచించారు. ప్రభుత్వం అనుకున్న టార్గెట్లను నెరవేర్చే బాధ్యత కలెక్టర్లదేనని సీఎం స్పష్టం చేశారు. కొంతమంది అధికారులు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను మానిటర్ చేయడం లేదని దృష్టికి వచ్చినట్లు వెల్లడించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై వేటు తప్పదని సీఎం హెచ్చరించారని తెలుస్తోంది.

వన్ స్టేట్–వన్ రేషన్ విధానం: సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. తొలి విడతలో భాగంగా నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి జాబితాలను వెంటనే సిద్ధం చేయాలని.. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అర్హుల జాబితాను జిల్లా ఇంచార్జీ మంత్రికి అందించాలని పేర్కొన్నారు. ఇంచార్జీ మంత్రి ఆమోదంతోనే కలెక్టర్లు అర్హుల జాబితాను విడుదల చేయాలని సూచించారు.

ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ధనసరి సీతక్క , ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి , ప్రభుత్వ సలహాదార్లు కే.కేశవరావు, షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్ , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

ప్రైవేట్ ట్రావెల్స్‌కు పొన్నం వార్నింగ్

మొదటి పేజీ తరువాయి

ఫిర్యాదులు వచ్చినా వెంటనే స్పందించాలన్నారు. అదనపు చార్జీలు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే బస్సులు సీజ్ చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు పొన్నం. తమ ప్రభుత్వం ప్రయాణికుల భద్రత, సంక్షేమానికే ప్రాధానత్య కల్పిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. ప్రయాణికులు పండగ సమయంలో జాగ్రత్తగా గమ్యస్థానాలకు వెళ్లాలని సూచించారు.

పండుగకు స్పెషల్ బస్సులు

సంక్రాంతి పండుగకు ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండేందుక టీజీఎస్ఆర్టీసీ ప్రత్యేక చర్యలు తీసుకుంది. సంక్రాంతి పండుగకు 6432 ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ ప్రత్యేక బస్సులు జనవరి 10 నుంచి నడుపుతున్నట్లు చెప్పారు. ప్రయాణికులకు అవసరమైతే ఆర్టీసీ మరిన్ని బస్సులు నడపడానికి సిద్ధంగా ఉందని ఆర్టీసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి మేజర్ బస్ స్టేషన్ దగ్గర ప్రత్యేక అధికారులు ప్రయాణికులకు ఇబ్బందులు కల్గకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

దుర్గం చెరువు కాలనీవాసులకు హైడ్రా కమిషనర్ హామీ..

మొదటి పేజీ తరువాయి

నాలుగు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని, లేక్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్.. హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ స్థానిక కాలనీల ప్రతినిధులకు హామీ ఇచ్చారు.ఇదిలా ఉంటే.. ఈరోజు ఉదయం మణికొండలోని నెక్నాంపూర్ చెరువులో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు హైడ్రా అధికారులు. మణికొండ జాగీరులో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా.. చెరువును కబ్జా చేసిన భారీ భవనాలు నిర్మిస్తున్నట్లు గుర్తించింది. నెక్నాంపూర్ చెరువు బఫర్ జోన్‌లో భారీ నిర్మాణాలు కొనసాగుతున్నట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. అయితే.. అక్రమ నిర్మాణాలను స్థానికులు హైడ్రా దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో.. వెంటనే స్పందించి విచారణ చేపట్టిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. అక్రమ నిర్మాణాలుగా తేలడంతో కూల్చివేశారు.

కేసీఆర్ కుటుంబాన్ని బీజేపీ వదిలిపెట్టదు..

- కేటీఆర్ విచారణపై బండి సంజయ్ హాట్ కామెంట్స్
- సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ కుటుంబానికి ఏదో ఒప్పందం ఉందనిపిస్తోంది
- లొట్టపీసు ముఖ్యమంత్రి అని కేటీఆర్ మాట్లాడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నాడు
- కేటీఆర్‌ని అరెస్ట్ చేస్తారో లేదో కూడా అనుమానమే- బండి సంజయ్.

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

కేటీఆర్ విచారణపై కేంద్రమంత్రి బండి సంజయ్ హాట్ కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ కుటుంబానికి ఏదో ఒప్పందం ఉందని పిస్తోందని ఆరోపించారు. లొట్టపీసు ముఖ్యమంత్రి అని కేటీఆర్ మాట్లాడుతుంటే రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉంటున్నాడని ప్రశ్నించారు. కేటీఆర్‌ని అరెస్ట్ చేస్తారో లేదో కూడా అనుమానమేనని తెలిపారు. ఫార్ములా ఈ రేస్‌లో రూ.700 కోట్లు లాభాలు వచ్చాయంటున్న కేటీఆర్.. అవి ఎక్కడున్నాయో కూడా చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ రెండు ఒక్కటే.. కావాలనే ఈ డ్రామాలు ఆడుతున్నాయని విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని బీజేపీ వదిలిపెట్టదు.. కచ్చితంగా వారి అవినీతిని బయటపెడుతామని అన్నారు. పొంగులేటి బాంబులు బాంబులు అన్నారు .. దీపావళి పోయింది, ముక్కోటి ఏకాదశి వెళ్లింది.. రేపు సంక్రాతి కూడా పోతుంది.. కానీ అవి పేలవని బండి సంజయ్ విమర్శించారు.మరోవైపు.. కరీంనగర్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేస్తామని బండి సంజయ్ తెలిపారు. అమృత్ భారత్ స్కీం ద్వారా ప్రధాని మోడీ 1300 రైల్వే పనులను పునరుద్ధరిస్తున్నారని అన్నారు. మార్చి లోపు కరీంనగర్ రైల్వే స్టేషనుని ప్రారంభించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. రూ.95 కోట్లతో కరీంనగర్ రైల్వే స్టేషను పనులు జరుగుతున్నాయి.. సకల సౌకర్యాలతో మోడల్ రైల్వే స్టేషనుగా రూపుదిద్దుతామని చెప్పారు. కరీంనగర్ ఆర్వోబీ పనులు అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆగిపోయాయి.. సేతుబంధు స్కీం ద్వారా కేంద్రప్రభుత్వం నిధులతో ఆర్వోబీ పనులు చేస్తున్నాం.. కేంద్రం వందశాతం పూర్తి నిధులు కేటాయించిందని బండి సంజయ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసే అభివృద్ధి పనులకి రాష్ట్ర ప్రభుత్వం సహకారం ఉండాలి.. భూసేకరణ చేయాల్సినది రాష్ట్ర ప్రభుత్వమేనని తెలిపారు. అంతేకాకుండా.. ఉప్పల్ ఆర్వోబీ పనులని ఆరు నెలలలో పూర్తి చేస్తామన్నారు. అలాగే.. 2027 లోపు కొత్తపల్లిమనోహరాబాద్ పనులు పూర్తిచేయడానికి టార్గెట్ పెట్టుకున్నామని బండి సంజయ్ చెప్పారు.

హైవేలపై సంక్రాంతి రష్..

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

నిలిచిపోయాయి. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చౌటుప్పల్ మండలం జాతీయ రహదారిపై, పంతంగి టోల్ ప్లాజా దగ్గర వాహనాల రద్దీ పెరిగింది. వాహనాలు నిలిచిపోయాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద 16 టోల్ గేట్లు ఉండగా విజయవాడ వైపు 10 టోల్ గేట్లను, హైదరాబాద్ వైపు 6 టోల్ గేట్లను తెరిచి వాహనాలను పంపిస్తున్నారు టోల్ సిబ్బంది.మరో వైపు నల్గొండ జిల్లా కేతపల్లి మండలం కొర్లపాడు టోల్ ప్లాజా దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. కొర్లపాడు టోల్ ప్లాజా దగ్గర మొత్తం 12 టోల్ బూత్ లు ఉండగా.. విజయవాడ వైపు ఏడు టోల్ బూతులను తెరిచి వాహనాలను పంపిస్తున్నారు టోల్ ప్లాజా సిబ్బంది. సంక్రాంతి వాహనాల రద్దీ నేపథ్యంలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసింది టోల్ ప్లాజా యాజమాన్యం. అంబులెన్స్ ను క్రేన్ ను అందుబాటులో ఉంచారు టోల్ ప్లాజా సిబ్బంది. శాలిగౌరారం రూరల్ సిఐ కొండల్ రెడ్డి టోల్ ప్లాజా దగ్గర వాహనాల రద్దీని పర్యవేక్షిస్తున్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

మొదటి పేజీ తరువాయి

కసరత్తు మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే ఆ రెండు పార్టీల కంటే ముందే అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఇప్పటికే బీజేపీ అభ్యర్థులు ప్రచారం హోరెత్తిస్తున్నారు. కాంగ్రెస్ ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో ఆ పార్టీ నుండి పోటీ చేసేందుకు ఆశవాహులు ఎక్కువగా ఉన్నారు. దీంతో అభ్యర్థుల ఎంపికపై అధికార పార్టీ ఆచీతూచీ వ్యవహరిస్తోంది.

అన్ని సమీకరణాలను పరిగణలోకి తీసుకుని క్యాండిడేట్ల సెలక్షన్ ప్రాసెస్ చేస్తోంది కాంగ్రెస్. అభ్యర్థుల ఎంపిక కొలిక్కి వచ్చాక.. క్యాండిడేట్ల పేర్లను కాంగ్రెస్ అనౌన్స్ చేయనున్నట్లు సమాచారం. ఇక, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూట గట్టుకున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండనున్నట్లు పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం జరుగుతోంది. బరిలోకి దిగి ఓటమి పాలు కావడం కంటే.. పోటీ చేయకపోవడమే ఉత్తమం అని గులాబీ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బరిలోకి దిగుతుందా లేదా అనేది తెలియాలంటే ఆ పార్టీ అధికారంగా ప్రకటిస్తే గానీ క్లారిటీ రాదు.

ఫన్ బకెట్ భార్గవ్‌కి 20 ఏళ్ళు జైలు శిక్ష..

మొదటి పేజీ తరువాయి

పలుమార్లు అత్యాచారానికి పాల్పడడం.. ఆ బాలికను గర్భవతిని చేశారు ఫన్ బకెట్ భార్గవ్. అయితే, బాలిక ఫిర్యాదుతో భార్గవ్‌పై కేసు నమోదు చేశారు పోలీసులు.. ఇప్పుడు కోర్టు శిక్ష ఖరారు చేసింది..కాగా, మైనర్ బాలికపై అత్యాచారం ఘటనలో 2021లోనే టిక్ టాక్ స్టార్, ఫన్ బకెట్ భార్గవ్ అలియాస్ చిప్పాడ భార్గవ్‌పై కేసు నమోదు అయ్యింది.. ఆ తర్వాత అరెస్ట్ చేశారు పోలీసులు.. ఇక, మైనర్ పై అత్యాచారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించింది.. చాలామంది అమ్మాయిలు భార్గవ్ బాధితుల జాబితాలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. సోషల్ మీడియా ఫేమ్ ని వాడుకుని తన కామ కోరికలు, అవసరాలు తీర్చుకునేందుకు వాడుకున్న భార్గవ్.. అమాయక యువతులను నమ్మించి మోసం చేశాడని ఫిర్యాదులు వచ్చాయి.. టిక్ టాక్ లో స్టార్ ని చేస్తానని, పాపులర్ గా మారుస్తానని, మీడియాలో.. సినిమాల్లో అవకాశాలు ఇప్పిస్తానని నమ్మించి.. మభ్యపెట్టి చాలామంది యువతులను భార్గవ్ లోబర్చుకున్నాడన్న ఆరోపణలు వచ్చాయి..ఇక,బాధితుల్లో 14ఏళ్ల మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్టు.. ఇక, ఆ దృశ్యాలను వీడియో తీసి.. బ్లాక్ చేసి మళ్లీ మళ్లీ అత్యాచారానికి ఒడిగట్టినట్టు తేల్చారు.. అయితే, సదరు బాలకి గర్భం దాల్చడంతో భార్గవ్ నిజస్వరూపం బట్టబయలైంది. అతడిపై దిశ, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయగా.. ఇప్పుడు కోర్టు శిక్ష ఖరారు చేసింది..

కేసీఆర్‌తో కేటీఆర్ భేటీ..

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

అయ్యారు. ఫార్ములా ఈ కార్ రేసులో నిన్న కేటీఆర్‌ను ఏసీబీ 7 గంటలు విచారించిన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలో.. ఏసీబీ విచారణకు సంబంధించి విషయాలను కేటీఆర్ కేసీఆర్‌కు వివరించారు. కాగా.. అడిగిన ప్రశ్నలు పదేపదే అడిగారని కేటీఆర్ తెలిపారు. విచారణకు పూర్తిగా సహకరించానని కేటీఆర్ చెప్పారు. మరోవైపు ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో ఈడీ కూడా కేటీఆర్ కు నోటీసులు ఇచ్చింది. ఈనెల 16న విచారణకు హాజరు కావాలంటూ తెలిపింది.ఇదిలా ఉంటే.. హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి ఈరోజు ఏసీబీ విచారణకు హాజరయ్యారు. 6 గంటలపాటు బిఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ అధికారులు ప్రశ్నించారు. ఈ క్రమంలో.. IAS అధికారి అరవింద్ కుమార్ ఆదేశాలతో నగదు రిలీజ్ చేసామని బిఎల్ఎన్ రెడ్డి అధికారులకు చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రొసీడింగ్స్ అన్ని పూర్తి చేశానని అన్నారు. ఇందులో తనకు సొంత ప్రయోజనం ఏమీ లేదని వెల్లడించారు. ఒకవైపు మంత్రి మరోవైపు పై అధికారి ఒత్తిడి వల్లనే ప్రొసీడింగ్స్ చేశానని బిఎల్ఎన్ రెడ్డి చెప్పారు. తాను ఏసీబీ విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. మీరు అడిగిన ప్రశ్నలే ఈడీ కూడా అడిగింది.. ఈడీ అడిగిన ప్రశ్నలు అన్నిటికి తాను సమాధానం ఇచ్చానని బిఎల్ఎన్ రెడ్డి తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అవమానించడం కరెక్ట్ కాదు..

- ముఖ్యమంత్రి హోదాను ఏవిధంగా గౌరవించాలో కేటీఆర్ నేర్చుకోవాలి
- బండి సంజయ్ కేంద్ర మంత్రి హోదాలో ఉండి ఇన్వెస్ట్‌గేట్ ఏజెన్సీని అవమానిస్తున్నారు
- గత ప్రభుత్వం రూపొందించిన ధరణిలో ఉన్న సమస్యలకు
- పరిస్కారం కల్పించేందు ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చింది- జీవన్ రెడ్డి.

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

కేటీఆర్, బండి సంజయ్‌లపై ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాను ఏ విధంగా గౌరవించాలో కేటీఆర్ నేర్చుకోవాలని అన్నారు. బండి సంజయ్ కేంద్రమంత్రి హోదాలో ఉండి ఇన్వెస్ట్‌గేట్ ఏజెన్సీని అవమానిస్తున్నాడని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అవమానించడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూపొందించిన ధరణిలో ఉన్న సమస్యలకు పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం భూభారతిని తీసుకొచ్చారని అన్నారు. సంక్రాంతి కానుకగా భూభారతిని అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశామని జీవన్ రెడ్డి తెలిపారు. భూభారతి చట్టాన్ని ఆమోదించినందుకు గవర్నర్‌కు ధన్యవాధాలు చెప్పారు.

ధరణి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. భూభారతిలో ఆపిల్ చేసుకొనే అవకాశం ఉంది.. సాగు కాలం కూడా పెట్టారని అన్నారు. రెవిన్యూ కోర్టు ఏర్పాటు చేశారని తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన ధరణిలో ఇవి ఏవి లేవని అన్నారు. గత ప్రభుత్వంలో వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థ లేకుండా పోయింది.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్ళీ వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ వస్తుందని పేర్కొన్నారు.

సంగారెడ్డి జిల్లాలో ప్రేమజంట ఆత్మహత్య..

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

తెలిసి తెలియని వయసులో ఇష్టపడుతున్నారు.. ప్రేమించుకుంటున్నారు. ఆ తర్వాత తెలిసిన వయసులో తనువు చాలిస్తున్నారు. తాము ఇష్టపడి ప్రేమించుకున్న వాళ్లు.. ఇంట్లో పెద్దలు వారి పెళ్లికి ఒప్పుకోకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. వారు చనిపోయి కన్నవారికి కడుపుకోత మిగులుస్తున్నారు. మనం రోజు వార్తల్లో ఎక్కడో దగ్గర చూస్తుంటాం.. పెద్దలు పెళ్లికి ఒప్పుకోలేదని సూసైడ్ చేసుకున్నారనే ఘటనలు ఎన్నో విన్నాం.. తాజాగా సంగారెడ్డి జిల్లాలో ఓ ప్రేమజంట ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సంగారెడ్డి జిల్లా మునిపల్లి (మం) బుసారెడ్డిపల్లి గ్రామ శివారులోని హరిత రిసార్ట్‌లో ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్నారు. నిన్న సాయంత్రం హరిత రిసార్ట్‌కు వచ్చిన ప్రేమజంట.. ఓ రూమ్ అద్దెకు తీసుకున్నారు. అయితే.. రాత్రి పూట ఎప్పుడు ఆత్మహత్యకు పాల్పడ్డారో తెలియదు కానీ, ఉదయం రూమ్ క్లినింగ్‌కి సిబ్బంది వెళ్ళగా ప్రేమికులు ఉరి వేసుకుని కనిపించారు. వెంటనే.. ఈ విషయాన్ని హోటల్ యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది. ఈ క్రమంలో.. మునిపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న ప్రేమికులు ఉదయ్(26), మౌనిక (19)గా గుర్తించారు. మృతుల స్వస్థలం సంగారెడ్డి జిల్లాలోని నిజాంపేట గ్రామం. ఇంట్లో ప్రేమ విషయం చెప్పడంతో వారి పెళ్లికి పెద్దలు ఒప్పుకోలేదు. దీంతో హరిత రిసార్ట్‌లో ప్రేమజంట ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారు

- సీఎం రేవంత్ రెడ్డిపై మరోసారి హరీష్ కామెంట్స్
- సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించారు
- రెండు వారాలు కూడా తిరగకముందే మళ్లీ రేట్లు పెంచారు : హరీష్ రావు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

ఒక మహిళ మృతి చెందారు, ఇక మీదట సినిమాలకు స్పెషల్ ప్రివిలేజ్ ఇచ్చేది లేదంటూ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెండు వారాలు కూడా తిరగకముందే ఊసరవెల్లి సైతం సిగ్గుపడేలా మాట మార్చారని మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. టికెట్ రేట్లు పెంచేది లేదంటూ అదే అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన మరో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాటలు సైతం స్వల్ప వ్యవధిలోనే నీటి మూటలు అయ్యాయని, అసెంబ్లీలో ప్రకటించిన దానికే విలువ లేకపోతే ఎట్లా ? అసెంబ్లీని కూడా తప్పుదోవ పట్టిస్తూ టికెట్ రేట్లు, అదనపు షోస్ కి అనుమతి ఇవ్వడం సభను అవమానించడమేనని ఆయన వ్యాఖ్యానించారు. అసెంబ్లీని తప్పుదోవ పట్టించినందుకు ముఖ్యమంత్రిపై, మంత్రిపై సభా హక్కుల ఉల్లంఘన కింద ప్రివిలేజ్ మోషన్ పెడతామని, మాట తప్పం , మడమ తిప్పం అంటూ బీరాలు పలికి ఇప్పుడు టికెట్ రేట్లు పెంపునకు ఎలా అనుమతి ఇచ్చారు? ఎవరికి లబ్ధి చేకూర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు? అని హరీష్ రావు ప్రశ్నించారు. గతంలో మీరు బెనిఫిట్ షోలకు, టికెట్ రేట్ల పెంపునకు అనుమతి ఇవ్వడం వల్లే ఒక మహిళ మృతి చెందారు, మరో పసివాడు ఇంకా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, ఈ పాపం మీ ప్రభుత్వానిదే కదా రేవంత్ రెడ్డి. ఆ దురదృష్ట ఘటనను మరిచిపోకముందే ఎందుకు ఈ యూ టర్న్? దీని వెనుక ఉన్న మర్మం ఏమిటి? అని హరీష్ రావు సెటైర్లు వేశారు.

హరీష్‌ను అరెస్ట్ చేయొద్దు.

- హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు పొడిగింపు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫోన్ టాపింగ్ కేసులో హైకోర్టు విచారణ జరిపింది. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. స్థిరాస్తి వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది. దీంతో పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలంటూ హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు.

పోలీసులు దర్యాప్తు, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని హరీష్‌రావు కోరారు. గత విచారణ సందర్భంగా హరీష్‌రావును అరెస్ట్ చేయొద్దంటూ మధ్యంతర ఉత్తర్వులిచ్చిన హైకోర్టు.. ఇవాళ మరోసారి విచారణ చేపట్టింది. చక్రధర్ గౌడ్ కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ 28వ తేదీకి వాయిదా వేసిన హైకోర్టు.. అప్పటి వరకు అరెస్ట్ చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు పొడిగించింది.

గోషామహల్‌లో మరోసారి కుంగిన చాక్నావాడి నాళా..

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

గోషామహల్ లో చాక్నావాడి నాళా మరోసారి కుంగింది. కుంగిన సమయం అర్ధరాత్రి కావడంతో పెను ప్రమాదం తప్పింది. దారుసల్లాం నుండి చాక్నావాడి వెళ్లే దారి మధ్యలో సివరేజి నాళా కుంగిపోయింది. ఇప్పటికే గతంలో రెండు సార్లు ఈ నాళా కుంగింది. గతంలో కుంగిన నాళా నిర్మాణ పనులకు కోసమని రీడిమిక్స్ లారీ అక్కడకు వచ్చింది. అయితే.. నాళాపై నుండి లారీ వెళ్లడంతో మరోసారి నాళా కుంగింది. దీంతో.. స్థానికులు భయాందోళనతో పరుగులు తీశారు. కాగా.. నిత్యం నాళాలు కుంగడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. దారుసల్లాం చౌరస్తా నుంచి చాక్నావాడా మీదుగా గోషామహల్ పోలీస్ గ్రౌండ్ వరకు సివరేజ్ నాళా ఉంది. సుమారు కిలో మీటర్ పైగా అండర్ గ్రౌండ్ సివరేజ్ నాళా ఉంది. పురాతన నాళా కావడంతో తరచూ కుంగిపోతుంది.

గత ప్రభుత్వ హయాంలో కూడా చాక్నావాడిలో ఉన్న నాళా కూలింది. దీంతో అప్పటి ప్రభుత్వం మంత్రులు అధికారులు సందర్శించి నాలా పనులు పూర్తి చేశారు. అయితే.. కొన్ని రోజుల క్రితమే చాక్నావాడిలో మళ్లీ నాలా కుంగింది. ఈ క్రమంలో.. ఆ నాళాను అధికారులు మరమ్మతులు చేసేందుకు పనులు ప్రారంభించారు. అయితే.. పనులు జరుగుతున్న సమయంలో దారుసలాం రోడ్డు నుండి చాక్నావాడికి వెళ్లే రోడ్డులో మరోసారి నాలా గురువారం అర్ధరాత్రి కుంగింది.

ఏసీబీ ఎదుట విచారణకు హాజరైన బీఎల్ఎన్ రెడ్డి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో ఏసీబీ విచారణ నేడు విచారణకు హాజరైన హెచ్ఎండిఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డి

నిందితులుగా ఉన్న వారిని ఒక్కొక్కరిని విచారిస్తున్న ఏసీబీ, ఈడీ

ఫార్ములా ఈకార్ రేసు కేసులో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్‌రెడ్డి ఈ రోజు ఏసీబీ కార్యాలయానికి హాజరయ్యారు. శుక్రవారం జరిగే విచారణలో, బీఎల్ఎన్ రెడ్డి నుండి హెచ్ఎండీఏ నిధులను ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంస్థకు బదిలీ చేసిన అంశంపై ఏసీబీ తన విచారణను కొనసాగించనుంది. ఈ విచారణలో బీఎల్ఎన్ రెడ్డి పై ప్రశ్నలు సంధించడానికి ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా వివరణలు కోరబడతాయి.

బీఎల్ఎన్ రెడ్డిని ఈడీ అధికారులు గత బుధవారం ఎనిమిది గంటల పాటు విచారించారు. ఆయనపై మనీలాండరింగ్, ఫెమా నిబంధనల ఉల్లంఘన అభియోగాలు ఉన్నాయి. ఈ విచారణ అనంతరం, శుక్రవారం ఆయన ఏసీబీ విచారణలో హాజరయ్యారు. ఏసీబీ విచారణలో, ఆయన నిధుల బదిలీ వ్యవహారాన్ని గురించి వివరణ ఇవ్వాలని ఆశిస్తున్నారు. ఫార్ములా ఈ కార్ రేసు సీజన్ 10 నిర్వహణకు సంబంధించి, రాష్ట్ర మున్సిపల్ విభాగం ఫార్ములా ఈ ఆపరేషన్స్ సంయుక్తంగా రూ.110 కోట్లు (90,00,000 బ్రిటన్ పౌండ్లు) ఎఫ్ఈవోకు చెల్లించేందుకు ఒప్పందం చేసుకున్నారు. అయితే, మొదటి వాయిదా కింద సెప్టెంబర్ 25న 22,50,000 పౌండ్లు (రూ.22,69,63,125) , రెండో వాయిదా కింద 29వ తేదీన మరో 22,50,000 పౌండ్లు (రూ.23,01,97,500) చెల్లించాలని నిర్ణయించారు. ఈ నిధులను హెచ్ఎండీఏ బోర్డు ఖాతా నుండి బ్రిటన్‌కు బదిలీ చేశారని ఈడీ గుర్తించింది.అక్టోబర్ 3న మొదటి వాయిదా కింద రూ.22,69,63,125, అక్టోబర్ 11న రెండో వాయిదా కింద రూ.23,01,97,500 మంజూరు చేయడం జరిగినది. ఈ మొత్తం మొత్తం రూ.45.71 కోట్లు, అదనంగా ఐటీ శాఖకు చెల్లించిన రూ.8 కోట్లు పెనాల్టీతో కలిపి మొత్తం రూ.54.89 కోట్ల సమాచారం ఈడీ సేకరించింది. ఈ మొత్తం జాడను రాబట్టిన తర్వాత బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ తన విచారణలో మరింత వివరాలు తీసుకోనుంది. అంతేకాకుండా, ఏసీబీ, ఈడీ, , ఇతర సంబంధిత అధికారులు ఈ కేసులో వారి ఆత్మీయ జవాబుదారీతనంతో, వారి నియమాలను ఉల్లంఘించిన వారిని కఠినంగా శిక్షించాలని సంకల్పించారు.

రేవంత్ సార్ మా జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వండి..

- గ్రూప్-4 అభ్యర్థుల వినతి!

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ గ్రూప్4 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు నియామక పత్రాలు ఇచ్చిన రేవంత్ సర్కార్ ఇంకా జాయినింగ్ ఆర్డర్స్ ఇవ్వకపోవడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అపాయింట్మెంట్ ఆర్డర్లు తీస్కొని 45 రోజులు గడుస్తున్న తమను విధుల్లోకి తీసుకోవట్లేదని వాపోతున్నారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషనల్ సొసైటీ సంస్థ జాయినింగ్ ఆర్డర్లు వెంటనే ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రూప్4లో 99 డిపార్ట్మెంట్స్ ఉండగా 98 శాఖలకు పోస్టింగ్స్ అండ్ ఆర్డర్లు ఇచ్చారు. కానీ తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషనల్ సొసైటీ సంస్థశాఖకు చెందిన అభ్యర్థులకు ఇంకా కౌన్సెలింగ్ నిర్వహించలేదు. దీంతో తమ పరిస్థితి ఏమిటని? ఇంకెప్పుడు ఉద్యోగాలు కేటాయిస్తారంటూ ప్రజాభవన్‌లో ప్రజావాణికి అభ్యర్థులు ఫిర్యాదు చేశారు.

సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు..

ఈ మేరకు 2024 డిసెంబర్ 4న పెద్దపల్లిలో ప్రభాపాలన విజయోత్సవాల్లో భాగంగా స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా వీరందరికీ నియామక పత్రాలు అందించారు. కానీ ఇంతవరకు విధుల్లోకి తీసుకోకపోవడంతో శుక్రవారం ప్రజా భవన్‌కు తరలివచ్చిన 191 అభ్యర్థులు వీలైనంత త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. తామంతా ఒక నెల జీతం కోల్పోవడం జరిగిందని, తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని కారణాలు ఏమైనా తొందరగా క్లియర్ చేసి జూనియర్ అసిస్టెంట్‌స్‌ను విధుల్లోకి తీసుకోవాలని కోరుతున్నారు.

అయితే దీనిపై సానుకూలంగా స్పందించిన అధికారులు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమాచారాన్ని తెలుసుకోగా.. విధుల్లోకి ఎప్పుడు తీసుకుంటారనేది స్పష్టం చేయలేయకపోవడంపై అభ్యర్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం ఈ శాఖలో 191 మంది అర్హత సాధించిన అభ్యర్థులున్నామని, ఆయా జిల్లాల వారీగా త్వరగా కౌన్సెలింగ్ జరిపి పోస్టింగ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

నిలిచిపోయిన ఆరోగ్యశ్రీ సేవలు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలు శుక్రవారం నుంచి నిలిచిపోయాయి. ప్రభుత్వం చెల్లించాల్సిన దాదాపు రూ.1,200 కోట్ల బకాయిలు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ తమ ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేసినట్లు తెలంగాణ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తెన్హా) ప్రకటించింది. ఆరోగ్యశ్రీ సేవలను ఎందుకు నిలిపివేయాల్సి వచ్చిందో రోగులకు వివరిస్తూ బోర్డులను కూడా తమ ఆసుపత్రుల ముందు ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఆసుపత్రుల్లోని ఆరోగ్యశ్రీ సిబ్బంది కూడా రోగులకు ఇదే విషయాన్ని చెబుతున్నారు. దీంతో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద పేదలు, ఉద్యోగులు, జర్నలిస్టుల కుటుంబాలకు వైద్య సేవలు అందని పరిస్థితి నెలకొంది.

బకాయిల చెల్లింపుపై స్పష్టమైన హామీ ఇవ్వాలి: తెన్హా

నెట్‌వర్క్ పరిధిలోని 368 ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీతో పాటు ఈహెచ్ఎస్ (ఉద్యోగులు), జేహెచ్ఎస్ (జర్నలిస్టులు) పథకాల కింద ప్రతి నెలా సుమారు రూ.100 కోట్ల విలువైన చికిత్సలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి ఇప్పటివరకు రూ. 1,030 కోట్లు విడుదల చేసింది. ఇందులో రూ.730 కోట్లు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిగిల్చిన బకాయిలు. ఈ లెక్కన ఈ సంవత్సరానికి సంబంధించి రూ.300 కోట్లు మాత్రమే ప్రభుత్వం చెల్లించినట్లు తెన్హా చెబుతోంది. ఇంకా రూ.1,100 కోట్ల నుంచి రూ.1,200 కోట్ల వరకు బకాయిలు రావాల్సి ఉందని సంఘం నేతలు తెలిపారు. బకాయిలు చెల్లించకుంటే ఈ నెల 10 నుంచి సేవలు నిలిపివేస్తామని తెన్హా ప్రకటించటంతో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈవో శివశంకర్ ఆ సంఘం నాయకులతో గురువారం చర్చలు జరిపారు. రూ.100 కోట్లను టోకెన్ కింద వెంటనే విడుదల చేస్తామని, వచ్చే నెలలో మరో రూ.150 కోట్లు విడుదల చేస్తామని తెలిపారు. దీంతో తెన్హా వెనక్కు తగ్గినట్లు వార్తలు వచ్చాయి.

కొత్తగా ఇచ్చిందేంటి?

బకాయిల్లో కేవలం రూ.100 కోట్లువిడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించడాన్ని తెన్హా తప్పు పట్టింది. ఆరోగ్యశ్రీ కింద ప్రతి నెలా రూ.100 కోట్ల విలువైన చికిత్సలు అందిస్తుంటే.. సంవత్సరం నుంచి రావాల్సిన రూ.1,200 కోట్లకుగాను రూ.100 కోట్లు ఇస్తామనటం సరికాదని పేర్కొంది. ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ పథకాలకు సంబంధించి 18 నెలల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపింది. ఈ మేరకు ఆరోగ్యశ్రీ సీఈవో శివశంకర్‌కు శుక్రవారం లేఖ రాస్తూ.. తమ బకాయిల పరిష్కారానికి కచ్చితమైన మార్గం చూపేంత వరకు ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, జేహెచ్ఎస్ సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది.

జంప్‌డ్ డిపాజిట్ స్కామ్‌పై అవగాహన కల్పించిన టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:



సైబర్ నేరాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్న టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ జంప్‌డ్ డిపాజిట్ స్కామ్ పేరిట జరుగుతున్న మోసాలుప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న వీసీ సజ్జనార్టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సైబర్ నేరాలపై ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో, ఈ రోజు ఆయన ఆసక్తికరమైన ట్వీట్ చేశారు. "జంప్‌డ్ డిపాజిట్ స్కామ్" పేరిట జరుగుతున్న మోసాలపై ప్రజలను జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

ఈ సందేశంలో భాగంగా, స్కామ్ వివరాలు తెలియజేసే వీడియోను సజ్జనార్ పోస్ట్ చేశారు. వీడియోలో ఆయన హెచ్చరిస్తూ, "మీకు తెలియని వ్యక్తుల నుంచి యూపీఐ ద్వారా డబ్బులు మీ ఖాతాలో జమయితే సంబరపడిపోకండి. ఆ డబ్బులు చూసేందుకు బ్యాలెన్స్ చెక్ చేస్తూ పిన్ ఎంటర్ చేస్తే, మీ ఖాతా ఖాళీ అవుతుంది" అని తెలిపారు. యూపీఐ ఐడీ ద్వారా సైబర్ నేరగాళ్లు ఫేక్ పేమెంట్ లింకులు పంపించి డబ్బులు దోచుకునే ప్రమాదం ఉందని, అలాంటి లింకులకు స్పందించరాదని సూచించారు. మోసానికి గురైనవారంతా వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రజలంతా ఇటువంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, తమ ఖాతాల భద్రతను రక్షించుకోవాలని సజ్జనార్ స్పష్టం చేశారు.

మణికొండలో హైడ్రా కూల్చివేతల

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

హైదరాబాద్ లో హైడ్రా కూల్చివేతలు మరోసారి మొదలు అయ్యాయి. ఈరోజు మణికొండలో నెక్నాంపూర్ లేక్ వ్యూ విల్లాస్ లో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నారు. నెక్నాంపూర్ చెరువు కబ్జా చేసి.. అక్రమంగా నిర్మాణాల చేసినట్లు హైడ్రా గుర్తించింది. నెక్నాంపూర్ చెరువు కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు.. చేస్తున్నట్లు హైడ్రాకు స్థానికుల ఫిర్యాదు అందించారు. అయితే గతంలో రెవెన్యూ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ ఆఫీసర్లు కూల్చివేశారు. మూడుసార్లు కూల్చివేసినా మళ్లీ అక్రమనిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించారు. దీంతో గురువారం నాడు నెక్నాంపూర్ చెరువును హైడ్రా కమీషనర్ రంగనాథ్ ఓ సారి పరిశీలించారు. చెరువును పరిశీలించి ఎఫ్టీఎల్, బఫర్ జోన్లో నిర్మాణాలు చేపట్టినట్లు నిర్ధారించారు. దీంతో రంగనాథ్ అదేశాలతో కూల్చివేతలు చేపట్టారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు జరుగుతున్నాయి.చెరువుల సంరక్షణే ధ్యేయంగా అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించింది హైడ్రా. నాలుగు చెరువులను...ఒకదశలో సిటీ నలుమూలా బుల్డోజర్లను పరుగులు పెట్టించిన హైడ్రా.. చెరువులను కబ్జా చేసి కట్టినవాటిపై కఠినంగానే ప్రవర్తించారు. ఇప్పుడు హైడ్రా ఫైలెట్ ప్రాజెక్ట్ గా హైదరాబాద్ లోని నాలుగు చెరువులను అభివృద్ధి చేసేందుకు రెడీ అయ్యింది. ఇప్పటికే ఆయా చెరువుల డిపిఆర్ లు సైతం రెడీ చేసింది హైడ్రా.

హైదరాబాద్ నగరాన్ని తిరిగి లేక్ సిటీగా మార్చేందుకు హైడ్రా ప్రత్యేక కార్యచరణ మొదలు పెట్టింది. ఇటీవల మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మిస్తున్న 8 అంతస్థుల భవాన్ని ఈరోజు కూల్చివేసిన సంగతి తెలిసిందే. గతంలోనే ఈ బిల్డింగ్ ను కూల్చినప్పటికీ, కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా మళ్లీ నిర్మాణాలు మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో హైడ్రాకు ఫిర్యాదులు వెళ్లాయి. దాంతో ఆ బిల్డింగ్ ను కూల్చేశారు.ఇదిలా ఉంటే.. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకోనున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా అనుకుంటుంది.

తగిన జాగ్రత్తలతో హెచ్ ఎంపీవీ దూరం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

హెచ్ఎంపీవీ గురించి భయపడాల్సిన అవసరం లేదని, కాస్త అప్రమత్తంగా ఉంటే సరిపోతుందని అమీర్‌పేటలోని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రికి చెందిన ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్టు, ఇంటెన్సివిస్టు డాక్టర్ రత్నబాబు కొల్లాబత్తుల తెలిపారు. ఈ వైరస్ గురించి సర్వత్రా ఆందోళన నెలకొన్న నేపథ్యంలో.. యూసుఫ్‌గూడలోని పోలీసు బెటాలియన్‌లో శిక్షణ పొందుతున్న 300 మంది పోలీసులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు.

"హెచ్ఎంపీవీ అనేది సాధారణంగా అప్పర్ రెస్పిరేటరీ ట్రాక్ట్ లోనే వస్తుంది. గొంతులో ఇబ్బంది ఉండొచ్చు, దగ్గు, జలుబు రావచ్చు. కొద్దిపాటి జ్వరం ఉండే అవకాశం ఉంది. అది బాగా ఎక్కువైతే అప్పుడు శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది అయ్యి, పిల్లికూతల్లా వచ్చి ఆయాసం రావచ్చు. కొందరిలో బ్రాంకైటిస్, న్యుమోనియా లాంటివి కూడా ఉంటాయి. చాలావరకు ఇది సాధారణంగానే ఉంటుంది. అయితే రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి, చిన్న పిల్లలకు సమస్య ఎక్కువ కావచ్చు. ఒకటి రెండు రోజులైనా తగ్గకపోతే అప్పుడు వైద్యుల వద్దకు వెళ్లి తగిన సూచనలు తీసుకోవాలి. దీని లక్షణాల్లో ప్రధానంగా ముక్కు దిబ్బడ, ముక్కు కారడం, గొంతులో గరగర, ఆయాసం, ఛాతీలో నొప్పి లాంటివి ఉంటాయి. కొందరికి మాత్రం ఒంటిమీద దద్దుర్లు కూడా వస్తాయి.కొత్త వైరస్ కాదుఇదేమీ కొత్తది కాదు.. ఎప్పుడో 2001లోనే నెదర్లాండ్స్‌లో దీన్ని కనుగొన్నారు. చిన్నపిల్లల్లో చాలావరకు ఇన్ఫెక్షన్లకు ఇది కారణం అవుతుంది. 1015% మందిలో మాత్రమే దీని లక్షణాలు తీవ్రంగా కనిపిస్తాయి. వ్యాధి ఉన్నవారికి దగ్గరగా ఉన్నవారికి వచ్చే అవకాశం ఉంటుంది. ఇది 25 రోజులే ఉంటాయి. తర్వాత దానంతట అదే తగ్గుతుంది. కొద్దిమందికి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అది ముదిరిపోయి ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, న్యుమోనియాలకు దారితీస్తుంది. చాలావరకు దగ్గు, జలుబు లాంటి సాధారణ లక్షణాలే ఉంటాయి. ఇది సాధారణంగా ఒకరి నుంచి మరొకరికే వస్తుంది. లేదా అప్పటికే వ్యాధి ఉన్నవారికి దగ్గరగా వెళ్లినా, దగ్గు.. తుమ్ముల నుంచి వచ్చే తుంపరల ద్వారా సోకుతుంది. అప్పటికే వ్యాధి ఉన్నవారికి షేక్ హ్యాండ్ ఇచ్చినా, కౌగలించుకున్నా, ముద్దుపెట్టుకున్నా కూడా అది వస్తుంది. తలుపు హ్యాండిళ్లు, బొమ్మలు, ఫోన్లు, ఇతర ఉపరితలాలను వ్యాధి ఉన్నవాళ్లు ముట్టుకుని, వాళ్ల తుంపరలు వాటిమీద పడినప్పుడు వేరేవాళ్లు ముట్టుకుంటే అప్పుడు సోకే అవకాశం ఉంది.

విశాఖసికింద్రాబాద్ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు కోచ్‌లు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

ప్రయాణికుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖసికింద్రాబాద్‌విశాఖ (20833/20834) మధ్య రాకపోకలు సాగిస్తోన్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ కు అదనంగా కోచ్‌లను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు 16 కోచ్‌లతో నడుస్తోన్న విశాఖసికింద్రాబాద్‌విశాఖ వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో అదనంగా మరో 4 కోచ్‌లను జత చేసింది. అదనపు కోచ్‌లు జనవరి 11 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నాయి. మరో 4 కోచ్‌లు పెంచడం ద్వారా ప్రస్తుతం 1,128గా ఉన్న సీటింగ్ కెపాసిటీ 1,414కి చేరనుంది.నాలుగు కోచ్‌లు అదనంగా జత చేశాక ఛైర్‌కార్ బోగీల సంఖ్య 14 నుంచి 18కి పెరిగింది. సీటింగ్ కెపాసిటీ 1,024 నుంచి 1,336కు చేరుకుంది. ప్రస్తుతం ఉన్న రెండు ఎగ్జిక్యూటివ్ క్లాస్ బోగీల సంఖ్యలో ఎలాంటి మార్పు చేయలేదు. ఈ రెండు బోగీల్లో 104 మంది ప్రయాణం చేయొచ్చు. దీంతో మొత్తం సీటింగ్ కెపాసిటీ 1,414కి చేరినట్లు అయింది.

గృహప్రవేశ వేడుకకు హాజరైన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

కొణిజర్ల మండలంలోని తనికెళ్లలో దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్. గాలిబ్ పాషా నూతన గృహప్రవేశ వేడుకను శుక్రవారం జరుపుకోగా.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ హాజరయ్యారు. రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ తో కలిసి వెళ్లి.. గాలిబ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కొణిజర్ల మండల నాయకులు రాయల పుల్లయ్య, పొట్లపల్లి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

చిత్తారి సింహాద్రి కి పితృవియోగం

- **భౌతిక కాయానికి నివాళులర్పించి, అంత్యక్రియలలో పాల్గొన్న మేకల మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య**

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

అఖిలభారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ తండ్రిగారైన చిత్తారు హుస్సేన్ అనారోగ్యంతో మరణించారు. వారి భౌతికకాయాన్ని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య సందర్శించి పూల మాలవేసి నివాళులర్పిం చి అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కన్న తండ్రి లేని లోటు ఏ కుమారుడికైనా తీవ్ర దిగ్భ్రాంతికల విషయమని, లోటును ఎవరు పూడ్చలేరని కానీ కాల నిర్ణయానికి ఎవరు అతీతులు కాదని, ధైర్యంగా ఉండాలని సింహాద్రి యాదవ్, చిత్తారి విశ్వనాథం ను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో లోడిగ వెంకన్న కనక బండి విజయలక్ష్మి పద్మ జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్, చేతుల నాగేశ్వరరావు యాదవ్, పగడాల నాగరాజు, బమ్మిడి శ్రీను పొదిలి సతీష్ వాగదాని పుల్లారావు, మొరి మేకల కోటయ్య సత్తి వెంకన్న మేకల నాగేశ్వరరావు, తోడేటి లింగరాజు, బండారు ప్రభాకర్, ఫంకు మురళి, బొల్లి సైదులు పల్లెబోయిన పుల్లారావు, తెల్లబోయిన రమణ పుచ్చకాయల వెంకటేశ్వర్లు పుచ్చకాయల కృష్ణ, పుచ్చకాయల వీరభద్రం, కొప్పుల నర్సింగరావు చింతలచెరువు కోటేశ్వరరావు, ఎర్రబోయిన చిన్న వెంకటయ్య వాగదాని రామాంజనేయులు, యాదవ సంఘం ముఖ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

చిత్తారు హుస్సేన్ మృతి మాజీ ఎంపీ నామ సంతాపం

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

ఖమ్మం కార్పొరేషన్ మధురానగర్ వాస్తవ్యులు అఖిల భారత యువ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి తండ్రి హుస్సేన్ మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ హుస్సేన్ ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

పలువురు నాయకుల నివాళి : డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ, తాళ్లూరి జీవన్ కుమార్, కూరాకుల వలరాజు, మోరంపూడి ప్రసాద్ రావు, చిలకల వెంకట నరసయ్య, మొర్రిమేకల కోటయ్య, గొల్లపూడి హరిక్రిష్ణ, వాకదాని కోటేశ్వరరావు తో పాటు యువజన నాయకులు చీకటి రాంబాబు, తిరుపతిరావు, లగడపాటి నవీన్ తదితరులు హుస్సేన్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

- **రూ.2 లక్షల ఆస్తినష్టం**

సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:

సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల పక్కన ఉన్న ఐనంపూడి కాంతమ్మ ఇల్లు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా దగ్ధమైంది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకునే వరకు 90 శాతం ఇల్లు మంటల్లో కాలిపోయింది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమాదం జరగడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు, కానీ రూ. 2 లక్షల మేర ఆస్తినష్టం జరిగింది.విషయం తెలుసుకున్న టీజీ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.

విద్యార్థులు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా

హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ 65వ డివిజన్ ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ పాఠశాలలో స్వామి వివేకానంద 162 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి, జేడీ సంస్థ కోఆర్డినేటర్ శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా పాల్గొని మాట్లాడుతూ స్వామి వివేకానంద ఇచ్చిన సందేశాలను వివరిస్తూ విద్యార్థులు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని స్వామి వివేకానంద ప్రపంచ మత మహాసభలకు హాజరై మన భారతదేశము యొక్క గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలల ఏ విధంగా చాటి చెప్పాడో అదేవిధంగా విద్యార్థులు కూడా స్వామి వివేకానంద సందేశాలు పాటిస్తూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగి భారతదేశం యొక్క ప్రతిభను ప్రపంచ నలుమూలల చాటాలని జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా నీతి నిజాయితీలను మరువకూడదని విద్యార్థులకు

సూచించారు.ఈ సంధర్భంగా నిర్వహించిన వ్యాస రచన,ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాజీపేట అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ పుప్పాల తిరుమల్, సుమన్ టీవీ సీఈవో గుజ్జారి శ్రీధర్ బాబు, ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్,రామకృష్ణ సేవా సమితి సభ్యుడు సౌమిత్రి లక్ష్మణ చార్య, పాఠశాల వ్యవస్థాపకురాలు చిట్టి రెడ్డి హారిక భగవాన్ రెడ్డి, డి.వాసుదేవ రెడ్డి,మధుకర్,కళ్యాణి,సారంగపాణి, వహీదాబేగం,జావిద్ ఖాన్,షర్మిల, రంజిత్ కుమార్,వెంకటేష్, వినయ్, ఇంద్రాణి,రాజ్ కుమార్,రూపాదేవి పాల్గొన్నారు.

యోగా ధ్యానం ద్వారా ఏకగ్రత పెంచుకోవాలి

వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఆత్మకూర్, అమరచింత కేజీబీవిలో ప్రేమ ఒనోటివా యొక్క స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా హియోనల్ పిగ్రోమ్ ను పల్లా శ్రీనివాసులు జిఈసిఓ, జిఈడివో ఆధ్వర్యంలో సుబ్బలక్ష్మి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పుడే లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యాన్ని సాధించడానికి కావలసిన మార్గాలను ఆసక్తితో తెలుసుకుని, అవకాశాలను కల్పించుకొని, వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారి బలాలను తెలుసుకొని బలహీనతలను అధిగమించి విధ్యార్థులు ఇతరులపై ఆధారపడకుండా, వారే ఎదుట వారికీ సహాయపడే విధంగా చదవాలని కొందరి జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులకు చక్కగా వివరిస్తూ విద్యార్థులను ఉత్తేజిత పరిచారు విద్యార్థులకు చక్కగా మార్గనిర్దేశం చేశారు.యోగా, ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత పెంచుకోవాలని సూచించారు.మంచిగా చదువుకుంటే, ప్రస్తుతం అభివృద్ధి చెందిన టెక్నాలజీని ఉపయోగించుకొని లక్ష్యాలు సులభంగా చేరుకోవాలని సూచించారు.సుబ్బలక్ష్మి విద్యార్థులకు అందుబాటు ఉంటు అవకాశాలను సద్వినియోగం చేసుకొని, సమయం వృథా చేసుకోకుండా చక్కటి ప్రణాళికలో, వార్మిక పరీక్షలకు సిద్ధం కావాలని సుచించారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించే వరకు ఎనో అడ్డంకులు ఎదురైనా అధిగమించి సాధించాలని సూచించారు.

మంత్రి పొంగులేటి సౌజన్యంతో ముగ్గుల పోటీలు

- **నేలకొండపల్లిలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి మాధురి**
- **కూసుమంచిలో విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన పొంగులేటి శ్రీలక్ష్మి రెడ్డి**
- **ఒక్కో మండలం నుంచి 500మందికి పైగా మహిళలు హాజరు**

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సౌజన్యంతో పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ముగ్గుల పోటీలు జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి, కూసుమంచి మండలాల్లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఒక్కో మండలం నుంచి 500 మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటారు. పండుగకి రెండు రోజుల ముందే ఆయా మండలాల్లో పండుగ కోలాహలం కనిపించింది. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నేలకొండపల్లి మండలంలో మంత్రి పొంగులేటి సతీమణి పొంగులేటి మాధురి, కూసుమంచి మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సతీమణి పొంగులేటి శ్రీ లక్ష్మి రెడ్డి హాజరై బహుమతులు అందించారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకీ పార్టిసిపేషన్ బహుమతిని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో పాటు రెండు మండలాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

- **హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం**

భీమదేవరపల్లి తెలంగాణ ముచ్చట్లు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం వేలేరు మండలం కన్నారం గ్రామంలో చోటుచేసుకుంది వేలేరు మండలం లోని ఇచ్చులపల్లి కన్నారం గ్రామానికి చెందిన మీడిదొడ్డి స్వామి రాజు s/o ఇజ్రాయేల్ తన వ్యవసాయ పనులను ముగించుకొని హన్మకొండ లో చదువుతున్న తన పిల్లలను సంక్రాంతి పండుగ సెలవులకి ఇంటికి తీసుకురావడానికి తన బైక్ పై మీడిదొడ్డి రమేష్ తో కలిసి వెళ్తు మల్లారం గ్రామ శివారులోకి వచ్చేసరికి కొత్తకొండ నుండి అతి వేగంగా వస్తున్న ట్రాక్టర్ దాటుతుండగా ట్రాక్టర్ వెనుక డబ్బా స్వామి రాజు ఛాతి భాగం బలంగా లొ తగలాగా అదుపు తప్పి వెనకాలే వస్తున్న కారు కి బైక్ తగిలి ఇద్దరు కింద పడిపోగా స్వామి రాజ్ ఆపస్మరక స్థితి లొ ఉండగా వెంటనే రమేష్ 108 కి కాల్ చేయగా అంబులెన్సు లొ హనుమకొండ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా బైక్ నడిపిన స్వామీరాజ్ చికిత్స పొందుతు చనిపోయినట్లు తెలిపారు. సమాచార నిమిత్తం ముల్కనూర్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

నేడు ఉభయ జిల్లాల్లో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి పర్యటన

- **రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మలతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శనివారం పర్యటించనున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. తొలుత ఉదయం 10గంటలకు దమ్మపేట మండలం కట్కూర్ లో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఉదయం 11 గంటలకు పూసుకుంట గ్రామంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కు హాజరవుతారు. ఆ తర్వాత.. గ్రామస్తులు, ఆయిల్ ఫామ్ రైతులతో సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3గంటలకు రఘునాధపాలెం మండలం మంచుకొండ లో ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత సాయంత్రం 4 గంటల నుంచి ఖమ్మం గట్టయ్య సెంటర్ లోని క్యాంపు కార్యాలయం లో అందుబాటులో ఉంటారు. అక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులను, శ్రేణులను, ప్రజలను కలుసుకుంటారు. ఈ మేరకు ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం ఓ ప్రకటన వెలువడింది

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

- **హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం**

భీమదేవరపల్లి తెలంగాణ ముచ్చట్లు

భీమదేవరపల్లి మండలం లోని ముస్తఫాపూర్ గ్రామానికి చెందిన కనుకం నాగయ్య s/o కనుకయ్య,వయసు :65 సం, కులం :మాదిగ అతడు గత 2 సంవత్సరాల నుండి అదే గ్రామానికి చెందిన బొక్కల ఇంద్ర సేన రెడ్డి బావి వద్ద వ్యవసాయ పాలేరు గా పనిచేస్తున్నాడు.రోజు వారి పని నిమిత్తం నాగయ్య తను పని చేస్తున్న పొలం దగ్గరికి శుక్రవారం ఉదయం 11:00 గంటలకు మొక్క జొన్న పంట కి నీరు పెడుతుండగా కరెంటు తీగకు తగిలి షాక్ తో చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న ముల్కనూర్ SI సాయి బాబు సంఘటన స్థలానికి వెళ్లి విచారణ కొరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు

ముత్తమాల కి ఆత్మీయ సన్మానం

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్నికైన "ముత్తమాల ప్రసాద్ కి" ఖమ్మం "రిషి గ్లోబల్ ఇనిస్టిట్యూట్" లో మాల మహానాడు రాష్ట్ర కో కన్వీనర్, ముఖ్య అతిథి పల్లా రాజశేఖర్ అడ్వకేట్, ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మర్రి ప్రకాష్ అడ్వకేట్ అధ్యక్షతన ఘనంగా సన్మానోత్సవ కార్యక్రమం జరిగినది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి వక్తలు మాట్లాడుతూ ప్రసాద్ ఉద్యోగం రిత్యా, యూనియన్ పరంగా ఎంతో కష్టపడి అంచేలంచెలుగా రాష్ట్ర స్థాయి ఉపాధ్యక్షులు గా ఎదుగుతూ సామాజిక స్ఫూర్తి తో పనిచేస్తూ ఉద్యోగుల సమస్యల పై నిరంతరం పోరాడుతున్నారు అని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో జంగం లక్ష్మణ్ రావు, రెంటాల ఆనంద్,గుడిపుడి కృష్ణ,దాసరి శ్రీనివాస్, కరాటే వేణు, కుమ్మరి వీరబాబు, వరికూటి మోహన్, కనపర్తి సంజీవరావు, అంజి, ఆమదాల ఉపేందర్, దుంపల హరీష్, కొట్టె సాయిలు, నాగండ్ల జగన్, గండమళ్ళ అశోక్, జమ్మి వీర బబాబు తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్: బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

150 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా భూమి కి పట్టాలు ఇవ్వాలి

- గిరిజన రైతులు మహా పాదయాత్ర
- ఆర్డీవోకు వినతి పత్రం అందజేసిన గిరిజన రైతులు
- మాజీ ఎంపిపి కృష్ణా నాయక్

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూరం మండలంలోని వెనికి తాండ, ముందరితాండ,మెడీ భాయి తాండ, కర్నె తాండ, ఆముదాల తాండ, బిజినేపల్లి మండలంలోని రెండు తండాలకు చెందిన గిరిజన రైతులు సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో, మహా పాదయాత్ర నిర్వహించారు. మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ గిరిజన రైతులు తో, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులతో కలిసి శుక్రవారం వనపర్తి కలెక్టరేట్ వరకు మహా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ మాట్లాడుతూ... 150 సంవత్సరాలుగా గిరిజన రైతులు సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలివ్వాలని గతంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రభుత్వానికి నివేదిక అందజేసి గిరిజన రైతులకు పట్టాలు ఇవ్వాలని కృషి చేశారని తెలిపారు. రాజా బహుదూర్ వంశీయులకు చెందిన 480 ఎకరాలు భూమిని గిరిజన రైతులు 150 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారని, ఇట్టి భూమిపై మాకు ఎలాంటి ఆధారం లేనందున బ్యాంకు రుణాలు, రైతుబంధు, రైతు బీమా వంటివి గిరిజన రైతులకు రావడంలేదని, దీంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. గతంలో జిల్లా కలెక్టర్ ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేయగా ఇలాంటి కార్యాచరణ జరగలేదాని పేర్కొన్నారు. సీలింగ్ యాక్ట్ ప్రకారం సాగులో ఉన్న గిరిజన రైతులకు పట్టాలి వాళ్ళని ఆర్డీవోకు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు వెంకట్ రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు, పుట్ట ఆంజనేయులు, జాతృనాయక్, నిక్సన్, నందిమల్ల అశోక్, పరమేశ్వర చారి, గిరిజన రైతులు పాల్గొన్నారు.

కొత్తగూడెం ఎయిర్ పోర్టు స్థల పరిశీలనకు కేంద్ర బృందం రాక

- 20న విమానాశ్రయ ఏర్పాటు స్థల పరిశీలన
- బృందం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు
- విమానాశ్రయం ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల వెల్లడి

ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:

కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటు తద్యమని, ఈనెల 20న కొత్తగూడెంలోని పలు మండలాలలో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందాలు పర్యటిస్తాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. ఇటీవల కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ని కలిసి కొత్తగూడెంలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని కోరిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిర్మాణానికి సంబంధించి గతంలో సూచించిన కొత్తగూడెం పరిసర ప్రాంతంలో భూములు అనుకూలంగా లేవని అనుమతి నిరాకరించగా, కొత్తగూడెం పరిధిలోని కొత్తగూడం, చుంచుపల్లి, సుజాత నగర్ మండలాలలో పలు భూములను గుర్తించామని, అక్కడ సర్వే నిర్వహించాలని ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కి లేఖ రాశారు. ఆ లేఖకు కేంద్ర మంత్రి బదులిస్తూ, ఎయిర్ పోర్టు నిర్మాణానికి సాధ్యసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం రావాల్సి ఉంటుందని, అందుకు అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని లేఖలో పేర్కొన్నారు. దీనికి స్పందించిన మంత్రి తుమ్మల, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని స్వయంగా కలిసి అంశాన్ని వారికి వివరించారు. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి అందుకు అవసరమయ్యే నిధుల విడుదలకు ప్రత్యేక జీవో విడుదల చేశారు. దీంతో నిధులు మంజూరయ్యాయి. ఈ అంశాన్ని మంత్రి తుమ్మల కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కి లేఖలో వివరించారు. అలాగే త్వరితగతిన సర్వే నిర్వహించేల ఆదేశాలు జారీ చేయాలని కోరారు. జిల్లాలో అనువైన స్థలంకోసం సర్వే నిర్వహించేందుకు పలు ప్రాంతాలను గుర్తించామని ఆ భూముల సాధ్యాసాధ్యాలు నిర్ధారించేలా చొరవ చూపాలని కోరారు.

20న ప్రత్యేక బృందం జిల్లాలో పర్యటన...

మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు సాధ్యాసాధ్యాల పరిశీలనకు ప్రత్యేక బృందం వస్తున్నట్లు వెల్లడించారు. ఈ బృందం పర్యటనకు కావలసిన అన్ని ఏర్పాట్లు చూడాలని జిల్లా కలెక్టర్ ని మంత్రి తుమ్మల ఆదేశించారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగూడెం పరిసరాల్లో విమానాశ్రయం ఏర్పాటు చేస్తే జిల్లా రూపు రేఖలు మారనున్నాయన్నారు. ఇప్పటికే కొత్తగూడెం పాల్వంచ కలిపి కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించిందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

విమానాశ్రయం తో రూపురేఖలు మారనున్న కొత్తగూడెం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం జిల్లా రూపు రేఖలు మారుతాయన్నారు. వేలాదిమంది యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. వాణిజ్యపరంగా, పర్యాటకపరంగా, పారిశ్రామికపరంగా అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో దోహదం చేస్తుందన్నారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం, సింగరేణి గనులకు పేరుగాంచిన కొత్తగూడం మరియు అశ్వాపురంలో భారజల పరిశ్రమకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు సైతం వచ్చేందుకు ఈ విమానాశ్రయం ఎంతగానో దోహదపడుతుందన్నారు.

సీఎంకు ప్రత్యేక ధన్యవాదాలు...

విమానాశ్రయం ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారం మరవలేనిదన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశారని, ఎయిర్ పోర్టుకు కావలసిన భూములను గుర్తించేందుకు సహాయ సహకారాలు అందించారన్నారు. అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

- అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు
- ఎన్.హెచ్. పై ప్రమాదం జరిగితే 1033 సంప్రదించాలి
- ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డు ఉండాలి
- రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమావేశంలో అదనపు కలెక్టర్

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రజల్లో అవగాహనకు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల వద్ద తప్పనిసరిగా స్కూల్ జోన్ సంబంధిత బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని జాతీయ రహదారులు, మెయిన్ రోడ్డులలో అధికంగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను మార్క్ చేసుకొని, ప్రమాదాలు జరిగితే దగ్గరిలోని ఏ ఆసుపత్రికి తరలించాలి అనే విషయమై మ్యాపింగ్ చేయాలని, యాక్సిడెంట్ స్పాట్ సమీపంలోని ఆసుపత్రులలో కనీస అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా బలోపేతం చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే 1033 కు ఫోన్ చేయాలని, దీనిపై ప్రజలకు తెలిసే విధంగా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులను, యాక్సిడెంట్ ప్రోన్ ఏరియా స్టిక్కర్లను ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఆర్టీసీ బస్సులు బస్ స్టాప్, బస్ బే ల వద్ద ఆపేలా డ్రైవర్లకు సూచనలు జారీ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై ప్రభుత్వంలోని డ్రైవర్లు, ఆర్టీసీ డ్రైవర్లకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అంబులెన్స్ వచ్చేందుకు ఆటో అడ్డ వద్ద ఇబ్బందులు రాకుండా ట్రాఫిక్ నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో రద్దీ అధికంగా ఉండే ప్రాంతాలలో రోడ్లపై ఆక్రమణలు ఉంటే వాటి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, అతివేగం వంటివి ప్రమాదకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు.ఈ సమావేశంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, డిపిఓ ఆశాలత, డిఎం&హెచ్ఓ డా. కళావతి బాయి, ఆర్టీవో వెంకటరమణ, ఏసీపీ శ్రీనివాసులు, విద్యా శాఖ ఆర్ఎంఓ రాజశేఖర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆర్ఎంఓ డా. రాంబాబు, లారీ ఓనర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రఘురాం ప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- శ్రీ వేంకటేశ్వర స్వామికి పూజలు.
- మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి.

మెదక్ జిల్లా తెలంగాణ ముచ్చట్లు:

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం .పద్మ దేవేందర్ రెడ్డి. ఉత్తర ద్వారం ద్వారా స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీ కోదండ రామాలయంలో స్వామివారి పల్లకి సేవలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లా ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కృపతో జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు ప్రజాప్రతినిధులకు మంచి ఆలోచనలు కలిగి ప్రజలకు మంచి సేవ చేయాలని ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాలని వెంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్, పట్టణ పార్టీ కో కన్వీనర్లు గడ్డమీది కృష్ణ గౌడ్, లింగ రెడ్డి,మాజీ కౌన్సిలర్ మాయ. మల్లేశం హవెలిఘనపూర్ మండలం మాజీ జెడ్పిటిసి సుజాత శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి

బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

ఖమ్మం పోలీస్ కంట్రోల్ రూమ్ (పిసిఆర్) భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ హెచ్ . కోక్యా కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/ భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:

సత్తుపల్లి మండలంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద మొత్తం 59 లబ్ధిదారులకు రూ. 59,06,844 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో బీసీ లకు 23, ఈబీసీ లకు 8, ఎస్సీ లకు 10, ఎస్టీ లకు 9, షాదీముబారక్ పథకం కింద 9 లబ్ధిదారులు ఉన్నారు. ఈ కార్యక్రమం కాకర్లపల్లి గ్రామంలో మరియు సత్తుపల్లి ఏంఎల్ఏ క్యాంప్ ఆఫీస్‌లో నిర్వహించబడింది. చెక్కులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, సొసైటీ అధ్యక్షులు, పట్టణ మరియు మండల కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలు అందిస్తున్న మద్దతుపై కృతజ్ఞతలు తెలిపారు.

నేను ఎక్కడినుండి ప్రాతినిధ్యం వహించిన సత్తుపల్లి అంటేనే ఇష్టం

- మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:

సత్తుపల్లి నియోజకవర్గం తనకు రాజకీయ జన్మనిచ్చిందని, ఎక్కడ ఉన్నా ఈ ప్రాంతం అంటే తనకు ప్రత్యేక ప్రేమ ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.తాను జిల్లాలో ఏ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించినా, సత్తుపల్లి ప్రజల సుఖ సంతోషాలు తనకు ముఖ్యమని చెప్పారు. అలాగే, సత్తుపల్లి అభివృద్ధి కోసం తన ప్రయత్నాలు ఎప్పుడూ కొనసాగుతాయని తెలిపారు.పామాయిల్ ఫ్యాక్టరీ, గోదావరి జలాలు లక్ష్యం వచ్చే ఉగాదికల్లా వేంసూరు మండలంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడతామని, సత్తుపల్లి నియోజకవర్గానికి గోదావరి జలాలు అందించటమే తన ముఖ్య రాజకీయ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. జాతీయ రహదారుల్లో సత్తుపల్లికి అధిక ప్రాధాన్యత ఇచ్చి కనెక్టివిటీ మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు.

భువిలో వెలసిన వైకుంఠమే భద్రాచలం!

భద్రాచలం,తెలంగాణ ముచ్చట్లు:

జగమేలిన జగదభిరాముడు భద్రాచలం రామాలయంలోని ఉత్తర ద్వారంలో సాక్షాత్కరించారు. పాహిమాం శ్రీరామచంద్ర ప్రభో అంటూ భక్తులు మైమరచిపోయారు. తెప్పోత్సవం జరిగిన మరుసటిరోజే ఇంత పెద్ద వేడుక ఉత్తర ద్వారంలో నయనానందం పంచింది. ఈ రెండు సంబరాల సౌరభాలను మదినిండా పదిలపరచుకున్న భక్తులు.. రాపత్తు ఉత్సవాన్నీ తిలకించి రాముడికి దాసులయ్యారు. జై శ్రీరామచంద్ర మూర్తికి అంటూ నీరాజనాలు వెల్లువెత్తటంతో ఈప్రాంతం భూలోక స్వర్గంగా మారింది. వైకుంఠ ఏకాదశి మహోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు.

ఘంటా నాదాలు.. వేద ఘోషతో..

రామాలయంలో గురువారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకం బాలభోగం కొనసాగింది. తీర్థప్రసాదాలు అందించారు. స్వామిని గరుడ వాహనంపై అధిష్ఠించి ఉత్తర ద్వారంలోకి తీసుకొచ్చారు. రామనామ సంకీర్తనలు ఆలపించారు. ఇష్ట దైవమైన శ్రీసీతారామచంద్రస్వామి దర్శనానికి ఆతృతగా భక్తకోటి ఎదురుచూడసాగింది. ఇంతలో ఆ మధుర క్షణాలు సమీపించాయి. శుక్రవారం ఉదయం 5 గంటల సమయంలో మంగళవాయిద్యాలు, ఘంటా నాదాలు, వేద ఘోషతో వైకుంఠ ద్వారం తెరుచుకుంది. గుగ్గిలాల పొగల మధ్య మంచు తెరలను చీల్చుకుంటూ స్వామి ఉత్తర ద్వారంలో ప్రత్యక్షమవటంతో భక్తులు పులకించిపోయారు. ముక్కోటి దేవతలు దర్శించుకున్న తరుణమిది నాదస్వరం, ఆరాధన, అష్టోత్తర శతనామార్చనను భక్తిశ్రద్ధలతో జరిపారు. ద్వార దర్శన విశిష్టతను తెలిపే ప్రవచనం మంత్రముగ్ధుల్ని చేసింది. పాంచరాత్రాగమం ప్రకారం భద్రాచలంలో వైకుంఠ ద్వార దర్శనం పూజలు చేస్తున్నట్లు వైదిక పెద్దలు సుభాషించారు. ముక్కోటి దేవతలు శ్రీమహావిష్ణువును వైకుంఠంలోని ఉత్తర ద్వారంనేంచి ఈ ఏకాదశి నాడే దర్శిస్తారు. అందుకే ఈ ఏకాదశికి ముక్కోటి ఏకాదశి అని పేరు వచ్చిందని వివరించారు. శ్రీరామతారక నామం పఠించారు. అష్టోత్తర పూజలు చేసే వేళ భక్తులు ఆధ్యాత్మిక సంద్రంలో మునిగితేలారు. వేద పఠనం భక్తిభావాలను ఉప్పొంగించింది. మంత్రపుష్పం సమర్పించారు. హారతి అందించారు.

మరో అయోధ్యగా భాసిల్లి..!

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని స్వామి వారు స్వర్ణ వాహనాలపై తిరువీధి సేవకు వేంచేయటంతో భక్తులు నీరాజనాలు పలికారు. ఐశ్వర్యానికి ప్రతీక అయిన గజవాహనంపై అమ్మవారు ఊరేగటంతో వీధులన్నీ శోభితమయ్యాయి. ఆంజయనేయస్వామి వాహనంపై లక్ష్మణస్వామి వేంచేశారు. గరుడ వాహనంపై రామచంద్రుడు తిరువీధిలో తిరుగాడి పూజలు అందుకున్నారు. కోలాటాలు, భజనలతో భద్రాద్రి మరో అయోధ్యగా భాసిల్లింది. స్థానాచార్యులు స్థలసాయి నేతృత్వంలో ప్రధానార్చకులు విజయరాఘవన్, రామస్వరూప్, వైదిక సిబ్బంది ఆధ్వర్యంలో వేడుక సాగింది. ఏర్పాట్లను ఈఓ రమాదేవి పర్యవేక్షించారు.

ప్రముఖుల సందడి.. రాముల వారిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, భద్రాద్రి, వికారాబాద్ కలెక్టర్లు జితేశ్ వి.పాటిల్, ప్రతీక్‌జైన్, ఐటీడీఏ పీఓ రాహుల్, భక్త రామదాసు పదోతరం వంశస్థుడు కంచెర్ల శ్రీనివాస్, ఆర్డీఓ దామోదర్‌రావు దర్శించుకున్నారు. ఎస్పీ రోహిత్‌రాజ్ పర్యవేక్షణలో ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ బందోబస్తు చర్యలు చేపట్టారు. గత నెల 31 నుంచి ఆగిన నిత్య కల్యాణాలు శనివారం నుంచి ప్రారంభమవుతాయని వైదిక పెద్దలు తెలిపారు.

నిబంధనలు పాటిస్తే.. ప్రమాదాలు దూరం

మిర్యాలగూడ,తెలంగాణ ముచ్చట్లు :

ప్రస్తుతం జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జరుగుతున్నప్పటికీ.. ఉమ్మడి జిల్లాలో రోడ్లపై ప్రమాదాలు మాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. శుక్రవారం తెల్లవారుజామున సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో ఐదుగురు మృతి చెందారు. ట్రాఫిక్, రవాణాశాఖ నిబంధనలను సక్రమంగా పాటించకపోవడం వల్లే ప్రమాదాలు సంభవిస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మిర్యాలగూడ ఎంవీఐ లాల్‌కోట వీరస్వామి 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

వాహనం డ్రైవర్లకు సరిపడా నిద్ర, విశ్రాంతి, భోజన సౌకర్యం కల్పించడంతో పాటు ఆరోగ్యవంతులై ఉండాలి.ర ప్రాంతాలకు వెళ్లే వాహనాల్లో ఇద్దరు డ్రైవర్లను నియమించాలి.వాహనం బ్రేకులతో పాటు టైర్లు ఇతర విడి భాగాలను తరచూ పరిశీలిస్తుండాలి.

మద్యం తాగి, చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడపొద్దు.సుశిక్షుతులైన డ్రైవర్లనే విధుల్లోకి తీసుకోవాలి.డ్రైవర్లు విధుల్లో ఉన్నప్పుడు ఏమరుపాటుగా కాకుండా ఏకాగ్రతతో ఉండాలి.రాత్రి వేళలో ప్రమాదాల నివారణకు వాహనాలకు తప్పనిసరిగా నాలుగు వైపులా రేడియం స్టిక్కర్ అతికించాలి.

హైవే రోడ్లపై పాటించాల్సిన జాగ్రత్తలు..

హైవే రోడ్లపై వాహనం మరమ్మతులకు గురైనప్పుడు రోడ్డుపై నిలపకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.రోడ్డుపై వాహనం నిలపాల్సి వస్తే రేడియం స్టిక్కర్లతో కూడిన మూడు కోణాల స్టాండ్లను వాహనం ముందు, వెనకాల అమర్చడంతో పాటు పార్కింగ్ లైట్లను ఆన్ చేయాలి.ఏదైనా అవసరం ఉంటే వాహనాన్ని హైవే అధికారులు సూచించిన ప్రాంతంలోనే నిలిపి ఉంచాలి. వాహనం మరమ్మతులకు గురైన వెంటనే హైవే సెక్యూరిటీ సిబ్బందికి సమాచారం అందించి వారి సహకారం తీసుకోవాలి.

రాత్రి వేళల్లో రోడ్లపై వాహనాలకు మరమ్మతులు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

భక్తులతో కిటకిటలాడిన వైష్ణవ ఆలయాలు

- వైకుంఠ ద్వార దర్శనం కోసం పోటెత్తిన భక్తులు
- ఉత్తర ద్వారం ద్వారా వైకుంఠ నాధుడుని దర్శించుకున్న ప్రముఖులు

వరంగల్, తెలంగాణ ముచ్చట్లు:





ఉమ్మడి వరంగల్ జిల్లాలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు భక్తులకు పోటెత్తారు. వైకుంఠ ఏకాదశి వేళ ఉమ్మడి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఉత్తర ద్వారం ద్వారా శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం కోసం భక్తులు వేకువజాము నుంచి క్యూ లైన్లో బారులు తీరారు. జిల్లాలలోని ప్రముఖ ప్రాచీన ప్రసిద్ధిగాంచిన వైష్ణవ ఆలయాలు ఉత్తర ద్వారాన్ని వచ్చి పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. గోవింద నామాలతో ఆలయాలు దద్దరిల్లాయి. ప్రత్యేకంగా గోవింద స్వాముల

ప్రత్యేక దర్శనం కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు.

చేశారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక.. వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం లోని శ్రీ గోవిందరాజుల స్వామి గోవిందాద్రి గుట్ట, బట్టల బజార్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, గీత మందిర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, గణేష్ నగర్, డాక్టర్స్ కాలనీ, గోపాల్ పూర్ రోడ్డు, తదితర శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో కూడా ఉత్తర ద్వార దర్శ నాలు కొనసాగుతున్నాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా గీత మందిర్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఉదయం 4.30 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వైష్ణవ ఆలయాలు విద్యుత్ దీపాలు, పుష్పాలంకరణలతో భక్తులకు కనువిందు చేశాయి. వైకుంఠ ఏకాదశి సందర్భంగా రాజకీయనేతలు ముఖ్య నాయకుల తో పాటు ప్రముఖులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని వైకుంఠ ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు వరుస సెలవులు

వరంగల్, తెలంగాణ ముచ్చట్లు:

వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఐదు రోజుల సెలవులు ప్రకటించినట్లు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నత శ్రేణి కార్యదర్శి పూలేపాక నిర్మల ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 11వ తేదీ శనివారం వారాంతపు సెలవు, 12వ తేదీ ఆదివారం వారాంతపు సెలవు, 13వ తేదీ సోమవారం భోగి పండుగ, 14వ తేదీ సంక్రాంతి పండుగ 15వ తేదీ బుధవారం కనుమ పండుగ సందర్భంగా సెలవులు ప్రకటించిన ఉన్నత శ్రేణి కార్యదర్శి పూలేపాక నిర్మల తిరిగి గురువారం 16 వ తేదీ నుంచి మార్కెట్లో యధావిధిగా క్రయవిక్రయాలు జరగనున్నట్లు ప్రకటనలో పేర్కొన్న కార్యదర్శి నిర్మల. ఈ విషయాన్ని రైతులు కార్మికులు వ్యాపారులు గమనించి సహకరించగలరని ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి నిర్మల శుక్రవారం ప్రకటన విడుదల చేశారు.

ఆదర్శంగా కరీంనగర్ రైల్వే స్టేషన్

కరీంనగర్,తెలంగాణ ముచ్చట్లు :

రాష్ట్రంలో రైల్వేలైన్ నిర్మాణ పనులు జాప్యం కావడానికి ప్రధాన కారణం భూసమస్యేనని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో ఆశించిన స్థాయిలో సహకరించడం లేదన్నారు. శుక్రవారం కరీంనగర్, కొత్తపల్లి రైల్వేస్టేషన్లను సందర్శించారు. పనుల పురోగతిని పరిశీలించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. తీగల గుట్టపల్లి ఆర్వోబీ పనుల తీరును పరిశీలించారు. అనంతరం రూ.36 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అప్రోచ్ రోడ్‌కు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. కొత్తపల్లిమనోహరాబాద్ రైల్వేలైన్ నిర్మాణ పనులను 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. కరీంనగర్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు మార్చి నాటికి పూర్తవుతాయన్నారు. రూ.60 కోట్లతో చేపట్టిన కొత్తపల్లి రైల్వేస్టేషన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మూడు నెలల్లో ఉప్పల్ ఆర్వోబీ పనులు పూర్తి చేస్తామని అధికారులు చెప్పినట్లు తెలిపారు. సేతుబంధన్ పథకం కింద పూర్తిగా కేంద్ర నిధులు రూ.154 కోట్లతో కరీంనగర్‌లో ఆర్వోబీ నిర్మాణ పనులు చేపట్టామన్నారు.

అధికారులపై ఆగ్రహం..

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రైల్వేలైన్ నిర్మాణం, ఇతర పనుల పురోగతిపై మంత్రి బండి సంజయ్ కలెక్టరేట్‌లో రైల్వే అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కరీంనగర్, ఉప్పల్ ఆర్వోబీల నిర్మాణ పనుల్లో జాప్యంపై అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్ణీత గడువులోగా ప్రాజెక్ట్ పనులన్నీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తనవంతు వాటా నిధులు మంజూరు చేయలేదని అధికారులు తెలపగా.. తన దృష్టికి ఎందుకు తేలేదని ప్రశ్నించారు. కరీంనగర్ నుంచి హసన్‌పర్తి రైల్వేలైన్ నిర్మాణంపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ త్వరలోనే ప్రకటన చేస్తారని మంత్రి సంజయ్ తెలిపారు.

సంక్రాంతి కానుక.. 187 మంది ఏఎస్ఐలకు పదోన్నతి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

1989-90 బ్యాచ్ పోలీస్ కానిస్టేబుళ్లకు తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతి కానుక అందించింది. ఆ బ్యాచ్‌లో ఎంపికై ప్రస్తుతం హైదరాబాద్ రీజియన్‌లో పనిచేస్తున్న 187 మంది ఏఎస్ఐలకు.. ఎస్ఐలుగా పదోన్నతి కల్పిస్తూ మల్టీ జోన్-2 ఐజీ సత్యనారాయణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

పన్నుల వసూళ్ల పై దృష్టి సారించాలి

- గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి
- జనవరి 31 నాటికి 60 శాతం పన్నుల సేకరణే లక్ష్యం

వరంగల్, తెలంగాణ ముచ్చట్లు:

గ్రేటర్ వరంగల్ నగరంలో పంద శాతం పన్నుల వసూళ్లపై దృష్టి సారించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మేయర్స ర్కిళ్ల, వార్డు ల వారిగా ఆస్తి, పన్నుల సేకరణ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతి పై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్వి విధ ప్రభుత్వ రంగ సంస్థలు, నివాస గృహాలు వాణిజ్య సంస్థల నుండి వసూలు చేసిన పన్నుల వివరాలు వార్డుల వారిగా అడిగి తెలుసుకున్నారు. 202425 ఆర్థిక సంవత్సరానికి రూ.114 కోట్ల 44 లక్షల పన్ను వసూలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు కేవలం 42 కోట్ల 59 లక్షల రూపాయలు వసూలు చేసారని, మిగిలిన పన్నుల సేకరణ లక్ష్యాన్ని సాధించుటకు ప్రణాళిక బద్దంగా సమష్టిగా కృషి అన్నారు. నిర్లక్ష్యాన్ని వీడి ఎట్టిపరిస్థితుల్లోనూ ఈనెల చివరి నాటికి 60 శాతం పన్నుల సేకరణ జరగేలా అంకితభావంతో కృషి చేయాలన్నారు. అందుకు రోజువారీ, వారం వారిగా లక్ష్యాలను బిల్ కలేకర్లు, వార్డు ఆఫీసర్లు, ఆర్ ఐ లకు కేటాయించి, లక్ష్యాన్ని సాధించేలా ఆర్ ఓ లు, ఉప కమిషనర్లు, అదనపు కమిషనర్ నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆస్తి పన్నుతో సమాంతరంగా నీటి పన్ను సేకరణ పై శ్రద్ధ వహించాలన్నారు. బిల్ కలెక్టర్లు కోరిన మేరకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పన్నుల సేకరణలో టెక్నికల్ సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని, పి ఓ ఎస్ మెషిన్లు మరమ్మతులు, మెషీన్లు అన్ని డివిజన్లలో అందుబాటులో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఐటి మేనేజర్ ను మేయర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై సమీక్షిస్తూ ఇప్పటివరకు జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో 93 శాతం సర్వే పుర్తయిందని, పెండింగ్ లో ఉన్న, డివిజన్లలో లేనివారిని పిలిపించి వివరాలు సేకరించి త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని మేయర్ అన్నారు.ఈ సమీక్షలో ఆదనవు కమిషనర్ జోనా, ఉప కమిషనర్లు కృష్ణ రెడ్డి, రవీందర్, పన్నుల అధికారి శ్రీనివాస్, ఐటీ మేనేజర్ రమెష్,ఆర్ ఓ లు శ్రీనివాస్, శహజాది బేగం, యూసుఫ్ ఉద్దీన్, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు.. సహాయక సంఘాలు

భూపాలపల్లి కలెక్టరేట్, తెలంగాణ ముచ్చట్లు:

వనితలు వ్యాపార రంగంలో తామేమి తక్కువ కాదని నిరూపిస్తున్నారు.. స్వయం సహాయక సంఘాల మహిళలు రైతులు, ప్రభుత్వానికి మధ్య వారధిలా ధాన్యం కొనుగోలు కేంద్రాలను విజయవంతంగా నిర్వహిస్తూ రైతులకు అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలను తీసుకుని కీలకంగా వ్యవహరిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా స్వయం సహాయక సంఘాల ద్వారా ఏడు మండలాల్లో 30 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వానాకాలం సీజన్‌కు సంబంధించి సన్నరకం ధాన్యం 1437 మంది అన్నదాతల నుంచి 52,524.43 క్వింటాళ్లు అలాగే దొడ్డు రకాలకు సంబంధించి 473 మంది రైతుల నుంచి 18,609 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారు. సన్నాలు, దొడ్డు రకానికి సంబంధించి కొనుగోలు చేసిన ధాన్యం విలువ రూ 19.09 కోట్లు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కేంద్రాల నిర్వహణలో అధికారులు, రైతులను సమన్వయం చేసుకుంటూ నిబంధనల మేరకు వచ్చిన ధాన్యాన్ని త్వరగా కాంటా వేయించి సకాలంలో మిల్లులకు ధాన్యం చేరేలా చేయడంతో పాటు ఎప్పటికప్పుడు రైతులకు రావాల్సిన ధాన్యం డబ్బులను సకాలంలో వారి ఖాతాలో జమ చేయించేలా చర్యలు తీసుకుంటున్నారు.

వారధిలా పనిచేస్తూ

అటు ప్రభుత్వం, ఇటు రైతులకు మధ్య వారధిలా మహిళా సంఘాలు కొనుగోలు కేంద్రాల ద్వారా అన్నదాతల నుంచి ధాన్యం కొనుగోలు చేసి ప్రభుత్వానికి అందిస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు, అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచడంతో పాటు ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసి వాటిని మిల్లులకు తరలించడం, ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం కొనుగోలు చేయడం కేంద్రాల బాధ్యత.. ఇందుకు క్వింటాకు రూ.32 చొప్పున ప్రభుత్వం నిర్వాహకులకు కమీషన్ చెల్లిస్తోంది. ఈ లెక్కన స్వయం సహాయక సంఘాలు కొనుగోలు చేసిన ధాన్యం విలువ ప్రకారం ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యానికి కమీషన్ ద్వారా రూ.22.76 లక్షల ఆదాయం పొందనున్నారు. కమీషన్ చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా విడుదల చేయాలని మహిళలు కోరుతున్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

ప్రత్యేక 'షో'లూ వద్దు

- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం
- బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ.. గేమ్‌ఛేంజర్‌కు ప్రత్యేక షోకుఎలా అనుమతి ఇస్తారంటూ అసహనం
- ప్రత్యేక షోలు, టికెట్ల ధరల పెంపును పునఃసమీక్షించాలి
- హోంశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శికి న్యాయస్థానం ఆదేశం

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

గేమ్‌ఛేంజర్ సినిమా ప్రత్యేక ప్రదర్శనలకు ప్రభుత్వం అనుమతివ్వడంపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఒకపక్క బెనిఫిట్ షోలు రద్దు చేశామంటూ, మరోపక్క ప్రత్యేక షోలకు అనుమతులు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించింది. ప్రత్యేక షో కూడా ఒకరకంగా బెనిఫిట్ షో లాంటిదే అని వ్యాఖ్యానించింది. వేకువజాము షోలకు అనుమతి, టికెట్ ధరల పెంపును పునఃసమీక్షించాలని స్పష్టం చేసింది. భవిష్యత్‌లో కూడా వేకువజాము షోలకు ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని చెబుతూ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది.

భారీ బడ్జెట్‌తో సినిమాలు తీసి ప్రేక్షకుల నుంచి డబ్బు వసూలు చేయాలనుకోవడం సరికాదని హితవు పలికింది. గేమ్‌ఛేంజర్ సినిమాకు సంబంధించి ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని చెబుతూ తదుపరి విచారణను ఈ నెల 24కు వాయిదా వేసింది. దిల్‌రాజు నిర్మాతగా శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ నటించిన గేమ్‌ఛేంజర్ సినిమా ప్రత్యేక షోలకు, టికెట్ ధరల పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. అర్ధరాత్రి 1 గంట బెనిఫిట్ షోకు మాత్రం ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

జనవరి 10న వేకువజామున 4 గంటల నుంచి 6 షోలకు అనుమతించింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైదరాబాద్‌కు చెందిన కూరగాయల వ్యాపారి గొర్ల భరత్‌రాజ్‌తోపాటు సతీశ్‌కమాల్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్ల పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి గురువారం విచారణ చేపట్టారు. ప్రత్యేక షోలకు అనుమతి ఇవ్వడం, టికెట్ ధరల పెంపు సినిమాటోగ్రఫీ నిబంధనలకు విరుద్ధమని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. 2021లో జారీ చేసిన జీఓ ప్రకారమే టికెట్ల ధరలు ఉండాలని, కానీ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జారీ చేసిన మెమో ఆధారంగా అధిక ధరలు వసూలు చేస్తున్నట్టు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

గేమ్‌ఛేంజర్ సినిమా టికెట్ ధరల పెంపు ఉత్తర్వులను నిలుపుదల చేసేలా ఆదేశాలివ్వాలని కోరారు. పెంచిన టికెట్ ధరలు పూర్తికాలం కొనసాగవని, ఈ నెల 19వ తేదీ వరకే ఉంటాయని హోంశాఖ జీపీ కోర్టుకు చెప్పారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి జోక్యం చేసుకొని.. అర్ధరాత్రి వేళ షోలకు అనుమతిస్తే ఇంటికి వెళ్లే సరికి ఎంత సమయం అవుతుందని జీపీని ప్రశ్నించారు. అభివృద్ధి అంటే అర్ధరాత్రి తర్వాత బయట తిరగడం కాదని, సమయానికి నిద్రపోవడం కూడా ముఖ్యమే కదా అని మరోసారి చెప్పారు. ప్రేక్షకుల భద్రతనూ దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు. తదుపరి విచారణను వాయిదా వేసింది

జేఈఈ మెయిన్ పరీక్ష కేంద్రాలు వెల్లడి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

ఈ నెల 22 నుంచి జరిగే జేఈఈ మెయిన్ మొదటి విడత పరీక్షలకు సంబంధించిన పరీక్ష కేంద్రాల వివరాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) శుక్రవారం వెల్లడించింది. విద్యార్థులకు ఏ షిఫ్ట్, ఏ కేంద్రంలో, ఎన్ని గంటలకు పరీక్ష ఉంటుందనే వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచింది. జేఈఈకి ఈ తరహా ముందస్తు సమాచారం ఇవ్వడం ఇదే మొదటిసారి. నోటిఫికేషన్ సమయంలో జేఈఈ పరీక్ష తేదీలను మాత్రమే ప్రకటించింది. తాజాగా పరీక్ష కేంద్రం వివరాలు తెలియజేయడంతో విద్యార్థులు ముందుగానే అవసరమైన ఏర్పాట్లు చేసుకునే వీలు కలిగింది. పరీక్ష కేంద్రం సమాచారం తెలుసుకునేందుకు జేఈఈ మెయిన్-2025 వెబ్‌సైట్‌లో లాగిన్ కావాలని శుక్రవారం ఒక ప్రకటనలో సూచించింది.

జేఈఈ మెయిన్ తొలి విడతకు సంబంధించి పేపర్-1 పరీక్షలు 22 నుంచి 29 వరకు జరుగుతాయి. బీటెక్‌లో ప్రవేశాలకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. 30వ తేదీన పేపర్-2ఎ (బీఆర్క్), పేపర్-2బీ (బీ ప్లానింగ్, బీఆర్క్ మరియు బీ ప్లానింగ్) పరీక్షలు ఉంటాయి. గత రెండేళ్ల మాదిరిగానే ఈసారి ప్రశ్నపత్రాల్లో రెండు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్ బీలో ఈసారి 5 ప్రశ్నలు ఇస్తారని ఎన్‌టీఏ తెలిపింది. గత మూడేళ్ల మాదిరి ఈసారి చాయిస్ ఉండదు. రెండు సెక్షన్లలో కూడా మైనస్ మార్కులు ఉంటాయి. సరైన సమాధానానికి 4 మార్కులు, తప్పుడు సమాధానానికి మైనస్ వన్ మార్కు ఉంటుంది. స్కోర్ కోసం తొలుత గణితం, ఆ తర్వాత భౌతిక శాస్త్రం, రసాయనశాస్త్రం విభాగంలో సాధించిన మార్కులను పరిగణనలోకి తీసుకుంటారు.

ఉత్తర ద్వార దర్శనం.. ఆధ్యాత్మిక ఆనందం

యాదగిరిగుట్ట,తెలంగాణ ముచ్చట్లు:

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహుడు వైకుంఠనాథుడి రూపంలో దర్శనమిచ్చారు. గరుడ ఆళ్వారుడిపై శ్రీస్వామివారి దివ్యరూపం చూసి భక్తులు ఆధ్యాత్మిక అనుభూతి పొందారు. రద్దీతో మాడవీధులు నిండిపోయాయి. నిర్ణయించిన ముహూర్తాన ఉత్తర ద్వార దర్శనం కల్పించిన ప్రధాన పూజారులు మోక్ష ఏకాదశి విశిష్టతను వివరించారు. భగవంతుడిని ఆరాధించేందుకు నమ్మాళ్వార్లు రచించిన దివ్య ప్రబంధాల పఠనం, అలంకార సంబరాలతో ఏటేటా జరిపే అధ్యయనోత్సవాలకు శుక్రవారమే తెర తీశారు. వైకుంఠ నాథుడిగా ఆలయ దేవుడి తిరువీధి సేవా పర్వంతో ఆర్రోజులు ఆధ్యాత్మిక సంబరాలను పూజారులు ఆలయ ఆచార, వ్యవహారాలతో చేపట్టారు. సాయంత్రం మత్స్య అవతార పర్వాన్ని నిర్వహించారు. ఈ విశిష్ట పర్వంలో ప్రభుత్వ విప్ అయిలయ్య, జడ్పర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఐఏఎస్ అధికారి భాస్కర్, ఆలయ ధర్మకర్త నరసింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు పాల్గొన్నారు. వివిధ కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తి సంగీతం, కూచిపూడి నృత్య ప్రదర్శన చేపట్టారు. అనుబంధంగా కొనసాగుతున్న పాతగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలోనూ వైకుంఠ ఏకాదశి వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

విశ్రాంత ఉద్యోగుల విరాళం

యాదగిరీశుడి ఆలయ విమానాన్ని స్వర్ణమయం



చేసే మహాపర్వంలో తమవంతుగా ఈ ఆలయ పెన్షనర్ల యూనియన్ నాయకులు రూ.1,01,116 చెక్కు రూపేణా శుక్రవారం దేవస్థానం ఈవో భాస్కర్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో నరసింహారావు, బాలనర్సయ్య, కృష్ణయ్య పాల్గొన్నారు. పిన్నపురెడ్డి లక్ష్మీమోహన్‌రెడ్డి స్వర్ణ విమానం రూపకల్పనకు విరాళంగా రూ.1,05,000 ఆలయ ఈవోకు శుక్రవారం అందజేశారని దేవస్థానం కార్యాలయం పేర్కొంది.

గుట్ట ఆలయ డైరీ ఆవిష్కరణ

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ప్రచురించిన 2025 సంవత్సర డైరీని ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆవిష్కరించారు. ఈ పర్వంలో ఆలయ ఈవో భాస్కర్‌రావు, వంశపారంపర్య ధర్మకర్త నరసింహమూర్తి, డీఈవో భాస్కరశర్మ, ఏఈవో రఘు పాల్గొన్నారు.

నేనూ మనిషినే.. పొరపాట్లు జరుగుతాయ్

- మోదీ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూ

సెంట్రల్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహిస్తోన్న పాడ్‌కాస్ట్‌లో అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరిద్దరూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. దీనికి సంబంధించిన వీడియోను నిఖిల్ కామత్ తన యూట్యూబ్ ఛానల్‌లో పోస్ట్ చేశారు. అంతకు ముందు ట్రైలర్‌ను మోదీ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. అందులో ప్రధాని గతంలో చేసిన వ్యాఖ్యలను వీరు గుర్తుచేసుకున్నారు. తానూ మనిషినేనని, పొరపాట్లు జరుగుతాయని మోదీ అన్నారు.

తొలుత ఈ వీడియో ట్రైలర్‌ను పోస్ట్ చేసిన నిఖిల్ కామత్.. ఆ తర్వాత గంటల వ్యవధిలోనే పూర్తి వీడియోను విడుదల చేశారు. దాదాపు 2 గంటల పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో రాజకీయాలు, వ్యవస్థాపకత, నాయకత్వ సవాళ్లు వంటి పలు అంశాలపై వీరిద్దరూ చర్చించుకున్నారు. ఆరంభంలో నిఖిల్ కామత్ మాట్లాడుతూ.. 'ప్రధానిని ఇంటర్వ్యూ చేస్తున్నానంటే ఒకింత భయంగా ఉంది' అని అన్నారు. దీనికి మోదీ బదులిస్తూ.. 'ఇదే నా తొలి పాడ్‌కాస్ట్. దీన్ని ప్రజలు ఎలా స్వీకరిస్తారో తెలియదు మరి' అనడంతో నవ్వులు విరిశాయి. రాజకీయాల్లోకి రావాలనుకునే యువతకు మీరిచ్చే సూచన ఏంటీ? అని నిఖిల్ కామత్ ప్రధానిని అడగ్గా.. ''రాజనీతి కలిగిన వ్యక్తులు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉంది. ప్రజాసేవ చేయాలన్న మిషన్ తీసుకోవడం కోసం రావాలి.. సొంత లక్ష్యాలు నెరవేర్చుకోవడం కోసం కాదు'' అని సమాధానమిచ్చారు. ఈసందర్భంగా మోదీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో చేసిన పాత ప్రసంగాల గురించి మాట్లాడుతూ.. ''అప్పుడు నేనే ఏదో అని ఉంటాను. పొరపాట్లు జరుగుతుంటాయి. నేనూ మనిషినే.. భగవంతుడిని కాదు కదా..!'' అని వ్యాఖ్యానించారు. తొలి రెండు పర్యాయాలు ప్రధానిగా తన అనుభవాలను మోదీ పంచుకున్నారు.

ద్విచక్ర వాహనం.. నిమిషాల్లో మాయం

కోదాడ,తెలంగాణ ముచ్చట్లు :

కోదాడ పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో గతేడాది డిసెంబరు 18న రాత్రి సమయంలో ఓ వ్యక్తి ఓ ఇంట్లోకి చొరబడ్డాడు. ఇంట్లో సీసీ ఫుటేజీని గమనించి ముఖానికి కర్చీఫ్ కట్టుకొని పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని తీసుకెళ్లాడు. ఈ దృశ్యాలు సీసీ ఫుటేజీల్లో రికార్డు కావడంతో సామాజిక మాధ్యమాల్లో వైరలయ్యాయి.

కోదాడ పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ చేసి పని నిమిత్తం ఓ దుకాణంలోకి వెళ్లాడు. దుకాణం నుంచి బయటకు వచ్చే సరికి వాహనం కనిపించకపోవడంతో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చాడు.

కోదాడ, న్యూస్‌టుడే: ఇటీవల ఎక్కడ చూసినా ద్విచక్ర వాహనాలు తరచూ చోరీకి గురవుతున్న ఘటనలే. ఇంట్లో, ఇంటి ఎదుట పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను దొంగలు సులువుగా తీసుకెళ్తున్నారు. పని నిమిత్తం పట్టణాలకు వెళ్లి దుకాణాల ఎదుట వాహనం నిలిపి, తర్వాత వస్తే కనిపించదు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఇటీవలి కాలంలో జిల్లాలో ఏదో ఒకచోట ఇలాంటి కేసులు నమోదవుతుండటం గమనార్హం.

పోలీసులకు చిక్కకుండా...

ద్విచక్ర వాహనాలను దొంగిలించే వారు ఒక ప్రాంతంలో చోరీ చేసిన వాహనాన్ని నంబర్ ప్లేట్‌తో సహా వాహనం రూపురేఖలను మారుస్తున్నారు.

పక్కనే ఉన్న మరో పట్టణానికి దొంగిలించిన వాహనంపైనే వెళ్తున్నారు. ఇలా ఒక ప్రాంతంలో చోరీ చేసిన వాహనాన్ని మరో ప్రాంతంలో విక్రయిస్తున్నారు. పార్కింగ్ చేసిన వాహనాన్ని నిమిషాల వ్యవధిలోనే తీసుకెళ్తున్నారు. క్షేత్రస్థాయిలో పోలీసులు నిఘా పెంచాలని ప్రజలు కోరుతున్నారు.

చోరీకి గురైన వాహనాలను సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితులను పట్టుకొని వెనక్కి తీసుకొస్తున్నామని కోదాడ పట్టణ ఇన్‌స్పెక్టర్ రాము తెలిపారు. ఒకచోట దొంగతనం చేసి నిందితులు వెంటనే వేరే ప్రాంతాలకు వెళ్తుండటంతో పట్టుకునేందుకు కొంత ఆలస్యం జరుగుతోందన్నారు. ద్విచక్ర వాహనాలను రాత్రి సమయంలో ఆరుబయట పార్కింగ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

చెరువుకు చేరిన చేపలు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురవడంతో దాదాపు అన్ని చెరువులు, కుంటల్లోకి నీరు వచ్చింది. దీంతో కొన్ని చెరువులను ఎంపిక చేశారు. అందులో చేప పిల్లలు వదిలేందుకు మత్స్యశాఖ అధికారులు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. అందుకు అనుగుణంగా గత ఏడాది నవంబరుకు లక్ష్యాన్ని పూర్తి చేశారు.

ఎంపిక చేసిన నీటి వనరుల్లో..

జిల్లా వ్యాప్తంగా 1617 చెరువులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏడాదంతా నీరుండే చెరువుల్లో చేప పిల్లలను పెంచేందుకు 82 నీటి వనరులను ఎంపిక చేశారు. వీటితో పాటు మధ్య తరహా ప్రాజెక్టులు పోచారం, హల్దీ, శాశ్వత నీటి వనరులైన వనదుర్గ (ఘనపూర్ ఆనకట్ట), కొంటూర్, రాయిన్‌చెరు తదితర వాటిల్లోకి ఈ సంవత్సరం పూర్తి స్థాయిలో నీరు వచ్చింది. దీంతో జిల్లా అధికారులు 64.31 లక్షల చేప పిల్లలను వదిలారు. గత ఏడాది నవంబర్ 7వ తేదీ నుంచి ప్రారంభించి 25వ తేదీ నాటికి పూర్తి చేశారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం 66.21 లక్షల చేప పిల్లలను వదలాల్సి ఉంది. ఎంపిక చేసిన చెరువుల్లో నీటి లభ్యత తక్కువగా ఉండడంతో పాటు రవాణా సమయంలో పిల్లలు చనిపోవడం తదితర కారణాలతో 1.90 లక్షలు తక్కువగా వదిలారు.

4వేల టన్నుల వృద్ధి లక్ష్యం

జిల్లా వ్యాప్తంగా అధికంగా వర్షాలు కురవడంతో సుమారు అన్ని చెరువుల్లోకి నీరు చేరింది. అయినప్పటికీ కేవలం ఎంపిక చేసిన చెరువుల్లోనే చేప పిల్లలను వదలాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావడంతో వాటిల్లోనే వదిలాం. ఇతర జిల్లాలతో పోల్చుకుంటే మెదక్ జిల్లాకు టెండర్ ప్రక్రియ ఆలస్యం అయినప్పటికీ ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు లక్ష్యాన్ని పూర్తి చేశాం. ఈసారి వదిలిన చేప పిల్లల నుంచి సుమారు 4 వేల టన్నుల చేపలను వృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం.

రూ.168 కోట్లతో 'చేనేత అభయహస్తం'

- నేతన్నలకు పొదుపు, భద్రత, భరోసా
- మూడు కొత్త పథకాలకు సీఎం ఆమోదం
- చేనేత, జౌళి కార్మికులకు సంక్రాంతి కానుక: మంత్రి తుమ్మల

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

రాష్ట్రంలోని చేనేత, జౌళి కార్మికులకు రూ.168 కోట్లతో చేనేత అభయహస్తం పథకం అమలుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా 'నేతన్న పొదుపు నిధి'కి రూ.115 కోట్లు, 'నేతన్న భద్రత'కు రూ.9 కోట్లు, 'నేతన్న భరోసా'కు రూ.44 కోట్లు కేటాయించారు. ఈ మేరకు చేనేత, జౌళిశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఉత్తర్వులు (జీవో నం.3) జారీ చేశారు. నేతన్నలకు ఇది సంక్రాంతి కానుకగా చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తన ముద్రను చాటేలా కొత్త పథకాలను అమలు చేయాలని నిర్ణయించింది. మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు అధికారులు కసరత్తు చేసి అభయహస్తం పథకానికి ప్రతిపాదనలు రూపొందించారు. ఈ పథకానికి ఆమోదముద్ర వేసిన ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని ఆదేశించారు.

నేతన్న పొదుపు నిధి: సొసైటీల పరిధిలోని చేనేత కార్మికులు తమ వేతనంలో ప్రతినెలా 8% (రూ.1,200 గరిష్ఠ పరిమితితో) పొదుపుచేస్తే, రాష్ట్ర ప్రభుత్వం దానికి రెట్టింపు వాటా (16%)ను జమ చేస్తుంది. దీనిద్వారా దాదాపు 38,000 మంది లబ్ధి పొందుతారు. అలాగే మరమగ్గాల కార్మికులు నెలవారీ వేతనంలో 8% పొదుపుచేస్తే, ప్రభుత్వం 8% వాటా జమచేస్తుంది. దీనిద్వారా 15,000 మంది లబ్ధి పొందే అవకాశం ఉంది. నేతన్న భద్రత: చేనేత, మరమగ్గాలు, అనుబంధ వృత్తుల కార్మికులందరికీ ఉచిత జీవిత బీమా పథకం. దీనికింద నమోదు చేసుకున్న కార్మికులు ఏ కారణంతోనైనా మరణిస్తే, వారి వారసుల (నామినీల)కు రూ.5 లక్షలు చెల్లిస్తారు.

నేతన్న భరోసా: రాష్ట్ర ప్రభుత్వం ముద్రించి ఇచ్చే మార్క్ లేబుళ్లను ఉపయోగించి చేనేత కార్మికులు

తయారుచేసే వస్త్ర ఉత్పత్తులకు వేతన మద్దతును అందిస్తారు. ఉత్పత్తి చేసిన వస్త్రాల పరిమాణానికి అనుగుణంగా ఒక సంవత్సరానికి ఒక్కో చేనేత కార్మికునికి రూ.18,000 వరకు, అనుబంధ కార్మికునికి రూ.6,000 వరకు మంజూరు చేస్తారు.

నేతన్నల అభివృద్ధికి భరోసా: తుమ్మల

రూ.168 కోట్లతో చేనేత అభయహస్తం పథకానికి ఆమోదం తెలిపిన సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని చేనేత, మరమగ్గాల కార్మికుల సంక్షేమానికి ఈ పథకం భరోసా కల్పిస్తుందన్నారు. శుక్రవారం ఆయన సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. ''కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సర కాలంలోనే చేనేత రంగానికి రూ.874 కోట్లు విడుదల చేశాం. గత ప్రభుత్వ హయాంలోని పథకాలకు బకాయిలు రూ.465 కోట్లు చెల్లించాం. కార్మికులకు నిరంతరం పని కల్పించాలనే ఉద్దేశంతో అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, సొసైటీలు.. వాటికి కావాల్సిన వస్త్రాలను టెస్కో ద్వారానే కొనుగోలు చేయాలంటూ జీవో జారీచేశాం. ఇందిరా మహిళాశక్తి చీరల పథకాన్ని ప్రారంభిస్తున్నాం. చేనేత కార్మికుల కోసం వేములవాడలో రూ.50 కోట్ల కార్పస్‌ఫండ్‌తో నూలుడిపో ఏర్పాటు చేస్తున్నాం'' అని తుమ్మల వివరించారు.

పల్లెల్లో పనుల జాతరపడవలు రూపొందించి..

నర్సాపూర్,తెలంగాణ ముచ్చట్లు:

సాధారణంగా పడవలను ఇనుము, కలప, ఫైబర్‌తో తయారుచేయడం మనకు తెలిసిందే.. కానీ కాంక్రీట్‌తో రూపొందించిన పడవలతో పోటీ పడ్డారు. ఇందుకు వేదికగా నిలిచింది నర్సాపూర్‌లోని బీవీఆర్ఐటీ కళాశాల. విష్ణు నేషనల్ కాంక్రీట్ కానో కాంపిటీషన్ (వీఎన్‌సీసీసీ)25 పేరిట సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈ పోటీలను చేపట్టారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన 14 జట్లు ఇందులో పాల్గొన్నాయి. ఒక జట్టులో ఆరుగురు విద్యార్థిని, విద్యార్థులున్నారు.

ప్రత్యేకంగా చెరువు నిర్మించి..

సివిల్ ఇంజినీరింగ్ ఆచార్యులు, నిపుణుల సమక్షంలో కళాశాల ఆవరణలో రెండెకరాలలో ప్రత్యేకంగా ఆరు అడుగుల లోతైన చెరువును నిర్మించారు. ఇందులోనే పోటీలు నిర్వహించారు. 200 మీ. పొడవున్న చెరువులో ఐదు రౌండ్లు పడవలు నడపాల్సి ఉంటుంది. ఎవరు తక్కువ సమయంలో ఐదు రౌండ్లు పూర్తిచేసిన వారిని విజేతలుగా ప్రకటించారు. స్లికాప్యూమ్, మెటాకోలిన్, సిమెంట్, లెకా బాల్స్, సినోస్పియర్, ప్యూమిక్ స్టోన్, ఇసుక, ఫ్లైయాష్, సూపర్ ప్లాస్టికైజర్ తదితర వాటిని వినియోగించి పడవలు రూపొందించారు. ఆరు నెలల ముందు నుంచే ఈ ప్రక్రియ మొదలైంది.

ఆసక్తితో పాల్గొన్నాం

గతేడాది భీమవరంలో జాతీయ స్థాయి పోటీలు జరిగాయి. అందులో పాల్గొని ప్రతిభ చాటాం. అదే ఉత్సాహంతో ఇక్కడ పోటీల్లో ఆసక్తితో పాల్గొన్నాం. ప్రాజెక్టు డిజైనింగ్ ఎలాగో తెలిసివచ్చింది. పడవ తయారీలో రామసేతు తయారీకి ఉపయోగించిన లేక్‌బాల్‌స్‌ను వినియోగించాం.

రెండేళ్లలో 50 అమృత్ భారత్ రైళ్ల తయారీ: అశ్వనీ వైష్ణవ్

సెంట్రల్ డెస్క్,తెలంగాణ ముచ్చట్లు:

రాబోయే రెండేళ్లలో చెన్నైలోని కోచ్ ఫ్యాక్టరీలో 50 అమృత్ భారత్ రైళ్లను తయారు చేయనున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారు. అమృత్‌భారత్ వెర్షన్ 2.0 రైళ్లలో కొత్తగా 12 రకాల మార్పులు చేపట్టినట్లు తెలిపారు. ఈ మేరకు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ సుబ్బారావుతో కలిసి శుక్రవారం కోచ్ ఫ్యాక్టరీని సందర్శించారు. అమృత్ భారత్ రైళ్లతో పాటు, వందేభారత్ 2.0 స్లీపర్ రైళ్ల తయారీని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

2024 జనవరిలో అమృత్ భారత్ వెర్షన్ 1.0ను ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారని మంత్రి తెలిపారు. ఏడాదిలో వచ్చిన స్పందన ఆధారంగా వెర్షన్ 2.0ను తీర్చిదిద్దినట్లు చెప్పారు. కొత్తగా 12 రకాల ఫీచర్లను జోడించినట్లు తెలిపారు. సెమీ ఆటోమేటిక్ కప్లెట్స్, మాడ్యులర్ టాయిలెట్స్, ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ ఫీచర్, ఎమర్జెన్సీ బ్రేక్ సిస్టమ్, వందే భారత్ రైళ్ల తరహాలో నిరంతరం వెలిగే లైట్లు, ఛార్జింగ్ పోర్టులతో పాటు బెర్తుల డిజైన్ కూడా మార్చినట్లు వెల్లడించారు. ప్యాంట్రీ కారును సమూలంగా మార్చినట్లు తెలిపారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాల లక్ష్యంగా ఈ రైళ్లను తీసుకొచ్చామని, తక్కువ ఖర్చుతో దూర ప్రాంతాలకు వెళ్లే వారికి మెరుగైన ప్రయాణ సౌకర్యాన్ని అందించడమే తమ లక్ష్యమని వివరించారు. అమృత్ భారత్ రైళ్లలో చేపడుతున్న మార్పుల గురించి ఎక్స్‌లో ఓ థ్రెడ్‌ను కూడా మంత్రి పోస్ట్ చేశారు.

సినిమాలకు గుడ్ బై చెప్పేస్తా అంటున్న నిత్యా మీనన్..

"చిత్రపరిశ్రమను వదిలిపెట్టాలని అనుకున్నాను. కానీ నా ఆలోచనను జాతీయ అవార్డు మార్చింద"ని అంటోంది కథానాయిక నిత్యామేనన్. నటనలో సహజత్వం, మురిపించే హావభావాలతో ప్రేక్షకులకు దగ్గరైన ఈమె.. ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయస్థాయిలో నిలిచిన సంగతి తెలిసిందే. మరికొద్దిరోజుల్లో 'కాదలిక్క నేరమిల్లై'తో తెరపైకి రాబోతున్న నిత్య.. చిత్రపరిశ్రమను వదిలి సాధారణ జీవితం గడపాలనే కోరిక ఉందని చెప్తుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. "నాకు సినీరంగం అంటే ఇష్టం లేదు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా జీవితాన్ని ఆస్వాదించాలనేది నా కోరిక. ప్రయాణించడమంటే కూడా చాలా ఇష్టం. కొంత కాలం నుంచి అవకాశం వస్తే వేరే రంగానికి వెళ్లాలని కూడా చూశాను. కానీ నా ఆలోచనల్ని తిప్పికొట్టింది జాతీయ అవార్డు. ఉత్తమ నటిగా నాకు దక్కిన ఈ పురస్కారం నేనెంటో నిరూపించి.. నా జీవితానికి ఓ మార్గాన్ని చూపించింది" అని చెప్పుకొచ్చింది నిత్య.

ప్రేక్షకుల ఊహలు.. అంచనాలకు మించేలా 'డాకు మహారాజ్''

ఎవరైనా చదవడంలో మాస్టర్స్ చేస్తారేమో. నేను చంపడంలో చేశా" అంటున్నారు 'డాకు మహారాజ్'. మరి ఆయన కథేంటి? తను తెరపై చేసిన యాక్షన్ హంగామా ఎలాంటి అనుభూతి అందించిందో తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే. నందమూరి బాలకృష్ణ టైటిల్ పాత్రలో నటించిన ఈ 'డాకు మహారాజ్'ను బాబీ కొల్లి తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికలు. బాబీ దేవోల్, ఊర్వశీ రౌతేలా కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 12న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించి.. రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేశారు. "వాడి ఒంటి మీద పదహారు కత్తిపోట్లు. ఒక బుల్లెట్ గాయం. అయినా కింద పడకుండా అంతమందిని నరికాడంటే.. అతను మనిషి కాదు.. వైల్డ్ యానిమల్" అంటూ ట్రైలర్‌లో బాలయ్య పాత్రను పరిచయం చేసిన తీరు ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కథానాయకుడు బాలకృష్ణ మాట్లాడుతూ.. "తిరుపతిలో చోటు చేసుకున్న తొక్కిసలాట ఘటన బాధాకరం. నన్నెంతో కలవరపరిచింది. అందుకే అనంతపురంలో నిర్వహించాల్సిన ప్రీరిలీజ్ వేడుకను రద్దు చేశాం. ఆ ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలి. నేనెప్పుడూ ప్రేక్షకులు నా నుంచి ఏం కోరుకుంటున్నారు.. ఎలాంటి పాత్రల్లో చూడాలనుకుంటున్నారన్నది ఆలోచిస్తుంటాను. 'ఆదిత్య 369'లో కృష్ణదేవరాయలు మారువేషంలో వచ్చి కృష్ణకుమార్‌ను కాపాడే పాత్ర ప్రేక్షకుల మదిలో బాగా గుర్తుండిపోయింది. అందుకే అలాంటి పాత్రతో తెరపై ఫుల్ లెంగ్త్‌లో కనిపిస్తే బాగుంటుంది అనుకుని.. దర్శకుడు బాబీ, నేను ఈ కథతో ప్రయాణం ప్రారంభించాం. తెలుగు వాళ్ల గొప్పదనం ఏంటి అన్నది చూపిస్తూనే.. ఓ మంచి సందేశాన్ని ఈ సినిమాతో చెప్పనున్నాం. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్లకు ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ఇందులో చాలా బలమైన మహిళా పాత్రలున్నాయి. ప్రగ్యా, శ్రద్ధా, ఊర్వశీ.. ఇలా ప్రతి ఒక్కరూ తమ పాత్రలకు అద్భుతంగా న్యాయం చేశారు తమన్ ఇప్పటికే నా 'అఖండ' చిత్రంతో స్పీకర్లు బద్దలు కొట్టేశాడు. ఇప్పుడాయన ఈ సినిమాతో మరోసారి థియేటర్లు అదరగొట్టనున్నారు. అవినాష్ ఆర్ట్ వర్క్, నిరంజన్, రూబెన్‌ల ఎడిటింగ్, విజయ్ కార్తీక్ విజువల్స్ అన్నీ ఆకర్షణగా నిలుస్తాయి. 'అఖండ' తర్వాత నుంచి నేనేంటో.. ఈ పరిశ్రమలో నా ప్రస్థానం ఏంటన్నది అందరూ చూస్తున్నారు. ఇకపై ఇంకా చూస్తారు. ఇప్పటి వరకు సంక్రాంతికి నా నుంచి వచ్చిన సినిమాలన్నీ ఘన విజయాల్ని అందుకున్నాయి. ఇప్పుడీ పండక్కి 'డాకు మహారాజ్'గా వస్తున్నా. ఇది తప్పకుండా ప్రేక్షకులు పెట్టుకున్న అంచనాలకు మించేలాగే ఉంటుంది" అన్నారు. "అన్‌స్టాపబుల్ మొదలైనప్పటి నుంచి అందరూ ఓ కొత్త బాలకృష్ణను చూస్తున్నారు.

sports స్పోర్ట్స్

స్మృతి మంధాన ఆల్‌టైమ్ రికార్డ్ భారత తొలి ప్లేయర్‌గా ఘనత

రత స్టార్ ప్లేయర్ స్మృతి మంధాన కెరీర్‌లో మరో అరుదైన ఘనత సాధించింది. వన్డే ఫార్మాట్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 4000 పరుగుల మార్క్ అందుకున్న భారత తొలి మహిళా ప్లేయర్‌గా రికార్డు సృష్టించింది. మంధాన 95 ఇన్నింగ్స్‌లోనే ఈ ఫీట్ సాధించింది. శుక్రవారం ఐర్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో 40 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద స్మృతి ఈ మైలురాయి అందుకుంది.

కాగా, మహిళల క్రికెట్‌లో భారత్ నుంచి మంధాన ఈ ఫీట్ సాధించిన రెండో ప్లేయర్ గా నిలిచింది. మాజీ ప్లేయర్ మిథాలీ రాజ్ (112 ఇన్నింగ్స్), మంధాన కంటే ముందు 4000 పరుగుల మార్క్ టచ్ చేసింది. ఓవరాల్‌గా వన్డేల్లో 4000+ పరుగులు సాధించిన 15వ ప్లేయర్‌గా మంధాన నిలిచింది. ఇక వరల్డ్‌వైడ్‌గా అత్యంత వేగంగా ఈ మైలురాయి అందుకున్న మూడో ప్లేయర్‌గా ఘనత సాధించింది.

బెలిండా క్లార్క్ (ఆస్ట్రేలియా) - 86 ఇన్నింగ్స్

మెగ్ లాన్నింగ్ (ఆస్ట్రేలియా) - 87 ఇన్నింగ్స్

స్మృతి మంధాన (భారత్) - 95 ఇన్నింగ్స్‌లు

లారా వోల్వార్డ్ (సౌతాఫ్రికా) - 96 ఇన్నింగ్స్

కరేన్ రోల్టన్ (ఆస్ట్రేలియా) - 103 ఇన్నింగ్స్

సుజీ బిట్స్ (న్యూజిలాండ్) - 105 ఇన్నింగ్స్

ఇక మ్యాచ్ విషయానికొస్తే, భారత్ 6 వికెట్ల తేడాతో నెగ్గింది. 239 పరుగుల టార్గెట్‌ను నాలుగు వికెట్లు కోల్పోయి 34.3 ఓవర్లలోనే ఛేదించింది. స్మృతి మంధాన (41 పరుగులు, 29 బంతుల్లో : 6 x4, 1x6) శుభారంభం అందించింది. మరో ఓపెనర్ ప్రతీకా రావల్ (89 పరుగులు), తేజస్ (53 పరుగులు) రాణించారు.

రవీంద్ర జడేజా రిటైర్మెంట్! అలా క్లూ ఇచ్చేశాడా?

టీమ్ఇండియా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా? అంటే ఔను అనే సమాధానం వినిపిస్తోంది. తాను షేర్ చేసిన ఓ పోస్ట్ వల్ల జడ్డూ క్రికెట్‌కు గుడ్ బై చెప్పనున్నాడా? అంటు చర్చ మొదలైంది. అటు ఫ్యాన్స్, నెటిజన్లు కూడా తన పోస్ట్‌కు అర్థం ఇదే అని, అతడు ఇలా క్లూ ఇస్తున్నాడని కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుతం ఇది క్రీడావర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. మరి జడ్డూ షేర్ చేసిన పోస్ట్ ఏంటంటే?

జడేజా తన టెస్టు జెర్సీ ఫొటోను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశాడు. అయితే సోషల్ మీడియాలో జడ్డూ ఎప్పుడూ యాక్టీవ్‌గానే ఉంటాడు. కానీ, ఎన్నడూ లేని విధంగా తొలిసారి తన జెర్సీ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేయడం వల్ల ఈ ఊహాగానాలకు బలం చేకూరింది. ఇప్పటికే అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన జడ్డూ, త్వరలోనే టెస్టు, వన్డే ఫార్మాట్లకు కూడా రిటైర్మెంట్ కూ సిద్ధమయ్యాడని, నెటిజన్లు అంటున్నారు. కానీ, జడ్డూ ఆ పోస్ట్ ఎందుకు షేర్ చేశాడో మాత్రం తెలియదు.

కాగా, ఇటీవల ముగిసిన ఆసీస్ పర్యటనలో జడేజా అనుకున్న స్థాయిలో రాణించలేకపోయాడు. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ రెండింట్లోనూ ఘోరంగా విఫలమయ్యాడు. ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌లు ఆడిన జడేజా 135 పరుగులు చేసి, 4 వికెట్లే పడగొట్టాడు. దీంతో అతడి టెస్టు రిటైర్మెంట్‌కు సమయమైందని పలువురు కామెంట్ చేస్తున్నారు. ఇంగ్లాండ్ ఈ నెలలో భారత్ పర్యటనకు రానుంది. ఈ పర్యటనలో 5టీ20, 3 వన్డే మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఫిబ్రవరిలో వన్డే సిరీస్ ఉండనుంది. ఈ సిరీస్‌కు బీసీసీఐ జట్టును ఎంపికచేసే సన్నాహాల్లో ఉంది. అయితే ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో జడేజాకు చోటు దక్కడం కష్టం అని వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో జడేజా రిటైర్మెంట్ గురించి ఆలోచిస్తున్నాడని సమాచారం.2009లో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన జడేజా మూడు ఫార్మాట్లలో టీమ్ఇండియాకు కీలకమైన ఆల్ రౌండర్‌గా ఎదిగాడు. మొత్తం ఇప్పటివరకు కెరీర్ లో 351 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 6641 పరుగులు, 597 వికెట్లు పడగొట్టాడు. టెస్టుల్లో నాలుగు సెంచరీలు బాదాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2013/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in